## కెటిఆర్ మేనేజ్‌మెంట్ కోటా ఎమ్మెల్యే : మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



16లో...

నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం 23, జనవరి 2024
16 పేజీలు



# అంతా రామమయం





- శ్రీరామ నామ స్మరణతో మారుమోగిన ఆలయాలు
- నెరవేరిన హిందువుల చిరకాల వాంఛ
- భక్తులతో కిక్కిరిసిన వైష్ణవ ఆలయాలు
- ప్రసార మాధ్యమాల్లో సైతం తిలకించిన భక్తులు



ప్రభాతవార్త, సూర్యాపేట : ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్న హిందువుల చిరకాల వాంఛ ఎట్టకేలకు నెరవేరింది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం అయోధ్యలో శ్రీరామచంద్రుడి ఆలయ నిర్మాణానికి ఏళ్ల తరబడి హిందువులు ఎదురుచూస్తూ వచ్చారు. ఎన్నో సమస్యలు, ఒడిదుడుకులు ఎదురైనప్పటికీ చివరకు అధిగమించి అయోధ్యలో రామాలయాన్ని నిర్మించి బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోతసవాన్ని అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దేశవ్యాప్తంగ ఎక్కడ చూసినా వైష్ణవ ఆలయాలన్నీ సోమవారం శ్రీరామ నామస్మరణతో మారుమోగాయి. పిల్లలు, పెద్దలు, ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో చేపట్టిన ప్రాణ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులయ్యారు. ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆలయాలకు వెళ్లలేని వృద్ధులు ప్రసార మాధ్యమాల్లో తిలకించి తరించారు. ఈ నెల 15న అయోధ్యలోని రామాలయంలో క్రతువులు ప్రారంభమయ్యాయి. నాటి నుండి పెద్ద ఎత్తున గ్రామాల్లో ప్రచారం నిర్వహించడంతో హిందువులంతా గ్రామాల్లో చేపట్టిన ప్రాణ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని కన్నులవిందుగా తిలకించి భగవంతుని కృపకు పాత్రులయ్యారు.

2వ పేజీలో...

# ప్రజల సమస్యల పరిష్కారం కొరకు ప్రజావాణి

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ : ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు పరిష్కారం చేయనున్నట్లు రాష్ట్ర రహదారులు,భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ప్రజా వాణి కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి,జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్‌పాటిల్ కలిసి ప్రజల నుండి వినతులు స్వీకరించారు.ప్రజలనుండి వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారం చేయాలని అక్కడి కక్కడే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కరెంట్ సరఫరా సమస్య లేకుండా విద్యుత్‌శాఖకు నిధులు మంజూరు చేసినట్లు,ఎస్‌పిడిసిఎల్ ఎస్.ఈని ఆదేశించారు. అంతరాయం లేకుండా ట్రాన్స్ఫార్మర్‌లు ఏర్పాటు చేసి టెండర్ పిలిచి పనులు చేపట్టాలని,నల్గొండ పట్టణంలో కూడా విద్యుత్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

2వ పేజీలో...




# గ్రామాభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలి

### జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్

2లో..

# అంతా రామమయం

మొదటి పేజీ తరువాయి

సోమవారం మధ్యాహ్నం 12:20 గంటలకు అయోధ్యలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని చేపట్టగా అదే సమయానికి ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఆయా గ్రామాల్లో కార్యక్రమాలు చేపట్టారు. పండుగ వాతావరణంలో ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం జరిగింది. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో మూడు, నాలుగు రోజుల ముందుగానే వైష్ణవ ఆలయాలను విద్యుత్ దీపాలతో ఆలయాలను ఆకర్షణీయంగా అలంకరించారు, ఆలయాల నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. వైష్ణవ ఆలయాలతో పాటు ఇతర ఆలయాల్లో సైతం భక్తులు పెద్ద ఎత్తున వేడుకల్లో పాల్గొన్నారు. గర్భగుడులను శుభ్రం చేసి ఆలయ పరిసరాలను శుభ్రపర్చి ఆలయాల ముందు టెంట్లను ఏర్పాటు చేసి వేడుకలను భక్తిశ్రద్ధలతో చేపట్టారు. వీధులన్నీ కాషాయమయమయ్యాయి. ఇళ్లపైన కాషాయ జెండాలను ఏరాపటు చేశారు. గ్రామాలు, పట్టణాల్లో పండుగ వాతావరణం నెలకొంది. బాలరాముడి విగ్రహ ప్రతిష్ట శుభాకాంక్షలు తెలుపుతూ బ్యానర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. 500 సంవత్సరాల నాటి కల నెరవేరనున్న సందర్భంగా అయోధ్య తరహాలోనే అన్ని రామాలయాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. శ్రీరామ జయ రామ జయ జయ రామ అనే మంత్రాన్ని 108 సార్లు జపించారు. శ్రీరామ నామస్మరణతో ఆలయాలు మారుమోగాయి. పంచామృతాలతో అభిషేకాలు చేశారు. అష్టోత్తర శతనామార్చాన, హనుమాన్ చాలీసా, రామాయణ పారాయణం నిర్వహించారు. పలు దేవాలయాల్లో అన్నదాన కార్యక్రమాలు సైతం నిర్వహించారు. ఇదిలా ఉండగా నెల రోజులుగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రామభక్తులు ఇంటింటికి అక్షింతలు పంపిణీ చేస్తున్న సంగతి తెలిసిందే. అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు ఆధ్వర్యంలో అయోధ్య నుండి వచ్చిన అక్షింతలను గ్రామాలు, పట్టణాల్లో పంపిణీ చేశారు. పలు గ్రామాల్లో ఊరేగింపులు సైతం ఏపట్టారు. వచిచన అక్షింతల కలశాలను ముందుగా ఆలయాల్లో ఏరాపటు చేసి ప్రత్యేక పూజలను నిర్వహించిన అనంతరం ఊరేగింపుగా ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. బాల రాముడి విగ్రహ ప్రతిష్ట



క్రతువు జరుగుతున్న నేపథ్యంలోనే ఆలయ అర్చకులు భక్తుల శిరస్సులపై చల్లారు. ఆలయాలకు వెళ్లలేని వారు ఇళ్లలోనే పూజలు చేపట్టి శిరస్సుపై అక్షింతలు వేసుకున్నారు. ప్రతి గ్రామంలో అయోధ్యలో ఉన్న వాతావరణం నెలకొంది. ఇదిలా ఉండగా సూర్యాపేట పట్టణంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా అభిషేకాలు నిర్వహించారు. శ్రీ సీతారామచంద్ర లక్ష్మణస్వామి ఉత్సవ మూర్తులను పట్టు వస్త్రాలతో అలంకరించారు. భజనలు, కోలాటాలు నిర్వహించారు. శ్రీరాముడి గొప్పతనాన్ని భక్తులకు వివరించారు. అదే విధంగా అభయాంజనేయస్వామి దేవాలయంలో ఈ కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్నదానాలను నిర్వహించగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అయోధ్యలో రాముడి ప్రాణ ప్రతిష్ట హిందువులకు అద్భుత ఘట్టమని పలువురు పేర్కొన్నారు. ప్రపంచంలోని హిందువులంతా గర్వపడే రోజుగా పేర్కొన్నారు. ఆదర్శవంతుడైన శ్రీరాముని పాలనలో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. రామాయణంలోని గొప్ప విషయాలు భవితరాలకు ఆదర్శం కావాలన్నారు. హిందువులంతా ఐక్యంగా రాముని బాటలో నడవాలన్నారు. ప్రత్యేక పూజల అనంతరం తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రజాప్రతినిధులు సైతం ప్రాణ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని శ్రీరాముని కృపకు పాత్రులయ్యారు. దేశ చరిత్రలో ఒక అద్భుత ఘట్టం ఆవిష్కరణ కావడంతో హిందువులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం



మఠంపల్లి జనవరి 22 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మిసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజాకార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారం కొరకు ప్రజావాణి

మొదటి పేజీ తరువాయి

అనంతరం పత్రికా విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజావాణిలో ప్రజల నుండి అందిన వినతులు అధికారులు సత్వరం పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులు పరిష్కరించి దరఖాస్తుదారులకు రిప్లై పంపాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమం నిర్లక్ష్యం చేసే అధికారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల గుండె చప్పుడు వినే కార్యక్రమం ప్రజావాణి కార్యక్రమం అని ఆయన తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రగతి భవన్ లో సామాన్యుల సమస్యలు వినేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి రాష్ట్ర ముఖ్యమంత్రి,మంత్రులు వినతులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈసమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్,ఇంఛార్జి మున్సిపల్ కమిషనర్ అబ్బగోని రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి సహకరిస్తా..ఎమ్మెల్యే వేముల

నార్కట్‌పల్లి, జనవరి 22 ప్రభాతవార్త : శ్రీ రాముడు మానవజాతికి ఆదర్శ పురుషుడు అటువంటి రాముని ఆలయ నిర్మాణానికి పూనుకుని అనేక ఒడిదుడుకుల ఎదురైనా ఎదుర్కొని స్వామి వారి ఆలయాన్ని పూర్తి చేసిన స్వర్ణగిరి శ్రీ పట్టాభిరామాలయ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తానని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం ఆలయ చైర్మన్ ఉండ్ర లింగారెడ్డి భాగ్యమ్మలకు హామీ ఇచ్చారు.సోమవారం ఆలయ గోపురం, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయనకు ఆలయ నిర్వాహకులు, అర్చకులు మర్యాద పూర్వకంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజల అనంతరం వేదాశర్వచనాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతమయినప్పటికీ ఎంతో భారీ స్థాయిలో నిర్మించిన ఆలయానికి అవసరమైన అన్ని వసుతులను ఏర్పాటు చేయడంలో, ఆలయాన్ని అభివృద్ధి పరచడంలో పూర్తి సహకారం అందిస్తానని అన్నారు.యాదాద్రి మాజీ అర్చకులు కారంపూడి లక్ష్మి నర్సింహాచార్యుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా పూజాది కార్యక్రమాలను ఎంతో వైభవోపేతంగా నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు,



అన్నప్రసాద వినియోగ కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో గద్దర్ నరసింహ్మ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, దూదిమెట్ల సత్తయ్య, ఎంపిటిసిలు బొక్క భూపాల్ రెడ్డి కనకమ్మ, పాశం శ్రీనివాస్ రెడ్డి, సట్టు సత్తయ్య, వెంకన్న, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలి




ప్రభాతవార్త, సూర్యాపేట : గ్రామపంచాయితీల అభివృద్ధి కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ సిహెచ్. ప్రియాంకతో కలిసి అధికారులతో సమీక్షా సమావేశంలో మాట్లాడారు. జిల్లాలోని గ్రామ పంచాయితీలలో ప్రాథమిక అవసరాలను గుర్తించి సదుపాయాలు కల్పించేందుకు అభివృద్ధి ప్రణాళికలను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాభివృద్ధి ప్రణాళికపై పంచాయితీ కార్యదర్శులతో ఇంజనీరింగ్, మహిళా అభివృద్ధిపై ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపట్టిన గ్రామపంచాయితీలలో 9 థీమ్‌లలో 409 అంశాలలో అభివృద్ధి ప్రణాళికలను పకడ్బందీగా రూపొందించాలన్నారు. గ్రామాల్లో పనిచేస్తున్న శాఖలను సమన్వయం చేసుకుని గ్రామ సభలను నిర్వహించి ప్రణాళికను రూపొందించి ఈ - గ్రామసభ పోర్టల్‌లో వివరాలు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామపంచాయితీలో గ్రామసభలను నిర్వహించాలని, శిశు, మహిళ అభివృద్ధి, ఆరోగ్యం అంశాలపై పరిశీలించి గ్రామ సభలో వివరాలను తెలియజేయాలన్నారు. ప్రజలతో, గ్రామపంచాయితీ పాలకవర్గంలో చర్చించి శానిటేషన్, గ్రామాల్లో రోడ్లు, మురుగుదొడ్లు, అంగన్‌వాడీ కేంద్రాల మరమ్మత్తులు చేసే విధంగా ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఆయా గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, రోడ్లు, భవనాల నిర్మాణాలు, తాగునీరు, వ్యవసాయం ఇతర రంగాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై అధికారులు దృష్టిసారించాలని తెలిపారు. రూపొందించిన ప్రణాళికల వివరాలను ఈ నెల 30వ తేదీలోగా ఈ గ్రామస్వరాజ్ పోర్టల్‌లో నమోదు చేయాలని తెలిపారు.

# ఆడబిడ్డలపాలిట వరం కల్యాణలక్ష్మి పథకం

## నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం

కట్టంగూర్,జనవరి 22,ప్రభాతవార్త

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు ఆడబిడ్డలపాలిట వరమని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. సోమవారం స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన కల్యాణలక్ష్మి,షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీరేశం ముఖ్యఅతిథిగా విచ్చేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ కల్యాణలక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తెలంగాణలో కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని, కల్యాణలక్ష్మి పథకంతో పేదింటి ఆడబిడ్డల పెండ్లికి రూ.1లక్షా 116లను ఆర్థిక సహాయం అందజేస్తుందన్నారు. మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుందని,మహిళలు వాటిని ఉపయోగించుకుని సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంభన సాధించాలన్నారు.త్వరలోనే



ఆరుగ్యారంటీలను అమలు చేస్తుందన్నారు.మండల తహశీల్దార్ దొంకెన స్వప్న అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి, ఎంపిడిఓ పోరెండ్ల సునీత, డిప్యూటీ తహశీల్దార్ జూకూరి సుకన్య, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సిరిగిరి కుమార్‌రెడ్డి, సర్పంచులు చెనగోని సతీష్‌గౌడ్,అయితగోని నారాయణ,పనస సైదులు, మాజీ జడ్పీటిసి సుంకరబోయిన నర్సింహ, మాజీ ఎంపిపిలు కొండ లింగస్వామి, రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, తదితరులు పాల్గొన్నారు.

# రామనామస్మరణతో మార్మోగిన ఆలయాలు





**బీబీనగర్, జనవరి 22 ప్రభాతవార్త**

అయోధ్య పుణ్యక్షేత్రంలో శ్రీరామ మందిరంలో శ్రీ బాల రాముడి ప్రాణ ప్రతిష్ట సందర్భంగా మండల వ్యాప్తంగా పలు ఆలయాల్లో శ్రీరామ నామ స్మరణతో మార్మోగాయి. భక్తులు పెద్ద ఎత్తున ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి భజన కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. స్వామి వారిని గ్రామ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. బీబీనగర్ మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో పిఆర్ ఫౌండేషన్ చైర్మన్ పివి.శ్యామ్‌సుందర్‌రావు సహకారంతో భక్తుల కోసం ఎల్ఈడి ఏర్పాటు చేసి అయోధ్యలో జరిగిన శ్రీ బాల రాముని ప్రాణ ప్రతిష్టా కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా భక్తులకు అందించారు. ఈ కార్యక్రమంలో పిఆర్ ఫౌండేషన్ చైర్మన్ పివి.శ్యామ్‌సుందర్‌రావు, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్, ఎంపిటిసి గోళి నరేందర్‌రెడ్డి, టంటం భార్గవ్, నాయకులు గోళి పింగల్‌రెడ్డి, నవీన్, గోర్కంటి శివ, బెండ ప్రవీణ్ తదితరులున్నారు. జంపల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణ రెడ్డి, డిసిసి నాయకులు పోటోళ్ల శ్యామ్ గౌడ్, గడ్డం బాల్‌రెడ్డి, సందిగారి బస్వ య్య, గోళి నరేందర్‌రెడ్డి, కాసుల ఆంజనేయులు, చెరుకు అచ ్చయ్య, పంజాల వెంకటేశం, ఆగమయ్య గౌడ్ తదితరులున్నారు. అదే విధంగా కొండమడుగు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచు కడెం లతా రాజేష్‌బాబు, ఉప సర్పంచు రంగ కృష్ణవేణి గోపాల్‌గౌడ్, మాజీ జెడ్పీటిసి బాషబోయిన పెంటయ్య, ఆలయ కమిటీ చైర్మన్ దేశం శ్రీనివాస్, మాజీ చైర్మన్లు గార్లపాటి కృష్ణ మూర్తి, జంగయ్య, అంజయ్య, మల్లేశం, శ్రీరాం కృష్ణమాచారి, వేణు, ఇస్తారిలు ఉన్నారు. అన్నం పట్లలో నిర్వహించిన వేడుకల్లో సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, వెంకిర్యాలలో రాచమల్ల శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ రాచ మల్ల లక్ష్మీ పద్మావతి, సోమ్ రమేష్ తది తరులున్నారు. రాఘవాపురంలో శ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో సీతారామచంద్రుల ఉత్సవ విగ్రహా లను ఊరేగింపు నిర్వహించారు.

# అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా..

## అట్టహాసంగా రామాలయంలో ప్రత్యేక పూజలు





**చౌటుప్పల్, జనవరి 22 ప్రభాతవార్త**

అయోధ్యలోని శ్రీ రామచంద్ర స్వామి ఆలయంలో బాల రాముని ప్రాణ ప్రతిష్టా మహోత్సవాల సందర్భంగా మంగళవారం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ప్రధాన ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు-సంధ్య దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాటిమీది ఆంజనేయ స్వామి ఆలయం నుంచి జై హనుమాన్; రామ లక్ష్మణ జానకీ అనే నినాదాలతో పట్టాబి రామయ్య చిత్ర పటంతో ఆలయానికి చేరుకున్నారు. అనంరతం రామాయంలో ఏర్పాటు చేసిన ఎల్ఈడిలో అయోధ్యలోని రామ ప్రాణ ప్రతిష్టా వేడుకలను మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్, ఎసిపి మొగిలయ్య, సిఐ దేవేందర్, బిజెపి నాయకులు గంగిడి మనోహర్‌రెడ్డిలు సందర్శించి వీక్షించారు. అనంతరం దొరవారి ఇంటి వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను వారు ప్రారంభించారు. వేడుకల్లో మ ఉన్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు సందగళ్ల విజయ సతీష్, పోలోజు శ్రీధర్‌బాబు, బొడిగె అరుణ బాలక్రిష్ణ, కాంశెట్టి శైలజ భాస్కర్‌గుప్తా, తాడూరి శిరీష పరమేష్, దండ అరుణ్‌కుమార్, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, నాయకులు సుర్వి నర్సింహా, మొగుదాల రమేష్, చింతల వెంకట్‌రెడ్డి, గుజ్జుల సురేందర్‌రెడ్డి, రామనగోని శంకర్, ఊడుగు రమేష్, ఊడుగు శ్రీనివాస్, ఊడుగు మల్లేశం, మంచికంటి భాస్కర్‌గుప్తా, బొబ్బిళ్ల మురళి, రాజు, నాగరాజు, రవి, మునుకుంట్ల సత్యనారాయణ, చింతల తిరుమల్‌రెడ్డి, గుజ్జుల రవీందర్‌రెడ్డి, కుక్కల నరిసంహా, వీరమల్ల యాదయ్య, మైలారం రాఘవేందర్, తోన్పూనూరి నర్సింహా, చెవ్వగోని వెంకటేశం, మహేష్, చింతకింది పాండు, ఆలయ ప్రధాన అర్చకులు పెద్ది సుధాకర్ శర్మ, కిషోర్ శర్మ మామిడి రాములు, శివకుమార్ తదితరులున్నారు.

# అడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలి సీడీపీవో పద్మావతి

**హాలియా, ప్రభాతవార్త. జనవరి 22:**

అడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలని, విద్యాబుద్ధులు నేర్చుకోవాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో గంధం పద్మావతి అన్నారు. సోమవారం ప్రాజెక్టు అనుముల పరిధిలోని హాలియా కేజీబీవీ పాఠశాల, జూనియర్ కళాశాలలో బాలికలకు బేటీ బచావో, బేటీ పడావో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా న్యూట్రిషన్ వివరాలు, సెల్ఫ్ డిఫెన్స్, ఉమెన్ ట్రాఫికింగ్ గురించి తెలియజేశారు. అదే విధంగా రక్తహీనత రాకుండా రాగిజావలాంటి మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని అమ్మాయిల అభివృద్ధికి అటంకంగా ఉన్న బాల కార్మికత, హత్యాచారాలు, బాల్య వివాహాలు నిర్లక్షరాస్యత పై బాలికలకు అవగాహన కల్పించారు. అదే విధంగా బాలికలు రోజు యోగా, ధ్యానం చేయడం వల్ల శారీరక వ్యాయామం, మానసిక ప్రశాంతత, చురుకుదనం, ఎక్కువగా ఉంటుందన్నారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో ఏసీడీపీవో సువర్ణ, సూపర్‌వైజర్ కె.రమాదేవి, స్పెషల్ అఫీసర్ హైమావతి, అధ్యాప సిబ్బంది, జూనియర్ కళాశాల లెక్చరర్స్ లింగారెడ్డి, లింగమూర్తి, అదిరెడ్డి, గోపిక, హరికృష్ణ, విద్యార్థులు, బాలికలు తదితరులు పాల్గొన్నారు.



# న్యాయ్ యాత్రపై బీజేపీ దాడి అమానుషం: గౌని రాజారమేష్‌యాదవ్

**హాలియా, ప్రభాతవార్త. జనవరి 22:**



బీజేపీ పార్టీ చేస్తున్న అన్యాయంపై రాహుల్ గాంధీ చేపట్టిన న్యాయ్ యాత్రలో భాగంగా అస్సాంలో జరుగుతున్నయాత్రపై అక్కడ ఉన్న బీజేపీ పార్టీ ముఖ్యమంత్రి హిమంతబిశ్వశర్మ బీజేపీ కార్యకర్తలను రెచ్చగొట్టి యాత్రను అడ్డుకోవడం అమానుషమని నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్ అన్నారు. సోమవారం రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి పిలుపు మేరకు అస్సాం ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను హాలియాలో దగ్ధం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ దేశంలో స్వేచ్ఛాయుతంగా ప్రజలకు చేరువ అవుతున్న క్రమంలో బీజేపీ పార్టీ ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడడడం దుర్మార్గమన్నారు. నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణగౌడ్, యువజన నాయకులు అనుముల అంజి, కాసర్ల గిరి, మహేష్, జినికల శ్రీను, బి.కోటేష్, పవన్‌కుమార్, రామునాయక్, సత్యనారాయణ, చారి, సాయి, శ్రావణ్, కోటేష్, నితిన్, టింకు, జానపాటి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# హాలియా రామాలయంలో భక్తుల ప్రత్యేక పూజలు

**హాలియా, ప్రభాతవార్త. జనవరి 22:**





అయోధ్యలో రామందిర బాల రాముడి గుడి నూతన నిర్మాణంలో భాగంగా హాలియా లోని శ్రీసీతారామ చంద్రస్వామి అలయంలో సోమవారం భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అయోధ్య విగ్రహా ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా భక్తులు అలయంలో భజనలు, రామకీర్తనలు, గీతా అలాపనలు చేశారు. ఈసందర్భంగా అలయ అవరణలో భారీ సైజులో ఎల్ఈడీ టీవీని ఏర్పాటు చేసి అయోధ్య లైవ్ కార్యక్రమాన్ని తిలకించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలతో పాటు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. అదే విధంగా హాలియా పురవీధుల్లో సాయంత్రం కోలాటాలు, డప్పుల మధ్య స్వామి వారి శోభయాత్రను అంగరంగవైభవంగా నిర్వహించారు. రామాలయంలో లవకుశ వేషాధారణలో చిన్నారులు పలువురిని అలరించారు. కార్యక్రమంలో రామాలయ అధ్యక్షుడు మేడేపల్లి మోహన్‌రావు, పురన ప్రముకులు మలిగిరెడ్డి లింగారెడ్డి, కాకునూరి నారాయణగౌడ్, మన్నెం రంజిత్‌యాదవ్, పానుగోతు రవికుమార్, చలమల వెంకట్‌రెడ్డి, గుర్రం ప్రభాకర్‌రెడ్డి, గుర్రం సత్యనారాయణరెడ్డి, మందా నరేందర్‌రెడ్డి, ఎమ్.రవీందర్, లాయర్ శేఖర్, శ్రీనుబాబు, శ్రీనివాస్‌గుప్తా, రేపాల వెంకన్న,., వీరమళ్ల కృష్ణయ్య, నోముల నరేష్, వెంకట్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, అంజనేయులు, మిట్టపల్లి శ్రీనివాస్, తేలపోలు శేఖర్, సక్రునాయక్, పూజారులు మురళి అయ్యగారు, వెంకటాచార్యులు, అర్ఎస్ఎస్ కార్యకర్తలు, మహిళా భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# అంతా రామమయం

*కోదాడ రూరల్, జనవరి 22 ప్రభాతవార్త*

ఐదు శతాబ్దాల కల నెరవేరిన వేళ సోమవారం అయోధ్యలో బాలరాముని ప్రాణ ప్రతిష్ట జరిగిన నేపధ్యంలో దేశమంతా రామయ్య నామంతో మారు మోగింది. అదే విధంగా కోదాడ పట్టణ ప్రజలు రామయ్య ప్రాణ ప్రతిష్టను అతిపెద్ద వేడకగా పండుగలా నిర్వహించుకున్నారు. ప్రధాన రహదారితో పాటు మిగిలిన రహదారులలో జై శ్రీరామ్ జెండాలతో తోరణాలను కట్టారు. ఎక్కడికక్కడ రామనామ సంకీర్తనలతో పాటు భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. శ్రీరామనవమిని జరుపుకున్నంత వేడుకగా ప్రజలు జరుపుకున్నారు. ప్రధాన రహదారిపై గల కోదండ రామాలయంలో అయోధ్యలో జరిగిన బాలరాముని ప్రతిష్ట కార్యక్రమాలను వీక్షించేందుకు నిర్వహణ కమిటీ వారు ఎల్ఈడి స్క్రీన్‌ను ఏర్పాటు చేయడంతో భక్తులు వీక్షించి తన్మయత్వం పొందారు. వాసవి క్లబ్ కోదాడ ఆధ్వర్యంలో ప్రత్యేక రాముని మండపాన్ని ఏర్పాటు చేసి అర్చకులతో పూజా కార్యక్రమాలను నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. స్వర్ణభారతి ట్రస్టు ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక రంగా థియేటర్‌లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదే విధంగా కట్టకొమ్ము గూడెం రోడ్డులో లోహిత హోమ్స్ వారు భజనలతో, కోలాటాలతో



ఊరేగింపు నిర్వహించారు. అనంతరం లిఖిత అర్కేడ్ వద్ద స్వామి వారి ఫ్లెక్సీ ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా లిఖిల హోమ్స్ చైర్మన్ పందిరి రాజశేఖర్ భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. పట్టణ బిజెపి ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. పట్టణం మొత్తం శ్రీరామనామస్మరణతో మార్మోగింది. ఈ కార్యక్రమాల్లో వాసవి క్లబ్ కోదాడ అధ్యక్షుడు వంగవీటి నాగరాజు, చల్లా లక్ష్మీనర్సయ్య, జగిని ప్రసాద్, వెంపటి ప్రసాద్, శ్రీనివాసరావు, చల్లా అశోక్, ఎర్ర శ్రీనివాసరావు, గాథం శెటిట శ్రీనివాసరావు, ఒరుగంటి ప్రభాకర్, రాయపూడి వెంకటనారాయణ, నీలా సత్యనారాయణ, యాదా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




# కష్టజీవుల రాజ్యాన్ని నిర్మించిన మహానేత లెనిన్

*కోదాడ రూరల్, జనవరి 22 ప్రభాతవార్త*

కష్టజీవుల రాజ్యాన్ని నిర్మించిన మహానేత లెనిన్ అని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో ప్రపంచ కార్మికోద్యమ నేత శత వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం చేయడంలో తన వంతు కృషి చాలా ఉందని ట్రేడ్ యూనియన్‌లు ఉండాలని చెప్పి తద్వారా పార్టీని ఎలా నిర్మించుకోవాలో అనేక సూచనలు చేశారన్నారు. మహిళల హక్కుల కోసం సంఘాలు పెట్టాలని లెనిన్ మొదట ప్రతిపాదన పెట్టాడన్నారు. బలమైన కమ్యూనిస్టు పార్టీని ఎలా నిర్మించాలో తన పుస్తకాల ద్వారా వివరించారని గుర్తు చేశారు. లెనిన్ స్ఫూర్తితో నేడు దేశంలో, రాష్ట్రంలో పాలక పార్టీలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బలమైన కమ్యూనిస్టు పార్టీని నిర్మాణం చేసుకుని పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా అధ్యక్షుడు ముల్కలపల్లి రాములు, సిపిఎం పట్టణ కార్యదర్శి మిట్టగణుపుల ముత్యాలు,



జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, బెల్లంకొండ సత్యనారాయణ, షేక్ సైదా, చిలుకూరు, అనంతగిరి, కోదాడ రూరల్ సిపిఎం మండల కార్యదర్శులు నాగటి రాములు, రాపోలు సూర్యనారాయణ, అలసగాని బ్రహ్మయ్య, బి. స్వరాజ్యం, వై. వీరాంజనేయులు, ఎస్. జానయ్య, రామకృష్ణారెడ్డి, వినోద్, కాటయ్య, షేక్ కబీర్‌దాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంగ్లీష్ ఒలంపిడియాడ్‌లో సత్తా చాటిన కోదాడ జయ విద్యార్థులు

*కోదాడ రూరల్, జనవరి 22 ప్రభాతవార్త*



సైన్స్ ఒలంపియాడ్ సంస్థ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 9వ ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ ఒలంపియాడ్ పరీక్షలో జయ ఐఐటి ఒలంపియాడ్ స్కూల్ నుండి 22 మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి 22 బంగారు పతకాలు సాధించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభను కనబర్చిన విద్యార్థు లను, కృషి చేసిన అధ్యాపక బృందాన్ని కరస్పాండెంట్ జయవేణు గోపాల్, డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి, ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణు అభినందించారు. తమ యొక్క అత్యుత్తమ ప్రోగ్రాం ద్వారా ఇటువంటి విజయాలను భవిష్యత్‌లో కూడా సాధిస్తామని తెలిపారు. తమపై విశ్వాసాన్ని ఉంచి అన్ని విధాల సహకరిస్తున్న తల్లిదండ్రులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత

*కోదాడ రూరల్, జనవరి 22 ప్రభాతవార్త*

అక్రమంగా తరలిస్తున్న పశువులను పట్టుకున్న సంఘటన సోమవారం కోదాడ మండల పరిధిలోని గుడిబ ండ వద్ద చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అక్రమంగా ఒరిస్సా రాష్ట్రం నుండి, మేళ్లచెరువు నుండి హైద్రాబాద్‌కు రెండు డిసిఎం వాహనాలలో తరలిస్తున్న 98 పశువులను పట్టుకుని వాటిని గోశాలకు పంపించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ జంగం శ్రీనివాస్ తెలిపారు.

## ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు

*మునగాల, జనవరి 22 ప్రభాతవార్త*

అయోధ్యలో రామ మందిర ఆవిష్కృతమైన సందర్భంగా మండలంలోని రామలింగేశ్వర, రామాలయంలో ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా రామాలయంలో శాంతి కళ్యాణం కార్యక్రమాన్ని చేపట్టారు. రాముని కృపకు ప్రతి ఒక్కరు పాత్రులు కావాలని, గ్రామంలోని పలువురు ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించు కున్నారు. ప్రజలు తమ ఇళ్లను శుభ్రం చేసుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించి అక్షింతలను



తలపై చల్లుకుంటూ ఆశీరా ్వదం తీసుకున్నారు. అనంతరం సాయంత్రం వేళ దీపాలను వెలిగించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యం లో పూజలు నిర్వహించిన సభ్యులు సంగీత వాయిద్యాలతో శోభాయాత్ర నిర్వహించారు. తొలుత నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కందాల శ్రీనివాసా చార్యులు, వారణాసి కిషోర్, బుచ్చి రామయ్య, వారణాసి వెంకట రామశాస్త్రి, ఆలయ కమిటీ అధ్యక్షులు తూమల వీరసామమి, శర్మ, నల్లపాటి శ్రీనివాస్, కంది బండ సత్యనారాయణ, వంగవీటి గరుమూర్తి, పివిడి ప్రసద్, గంధం అంజయ్య, బోనాల వెంకటప్పయ్య, దేవినేని సీతారామయ్య పాల్గొన్నారు.

## శ్రీకోదండరామాలయం ప్రతిష్టా మహోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

*కోదాడ రూరల్, జనవరి 22 ప్రభాతవార్త*



త్వరలో జరగనున్న శ్రీ కోదండరామాలయం ప్రతిష్టా మహోత్సవ ఆహ్వాన పత్రిక, గోడపత్రికలను సోమవారం ఆలయంలో వేద పండితులు శ్రీమాన్ వావిలాల లక్ష్మీనారాయణశర్మ, అర్చక స్వాముల చేతుల మీదుగా దాతలు, ధర్మకర్తలు, ప్రతిష్టా మహోత్సవ కమిటీ సభ్యుల సమ క్షంలో ఆవిష్కరించారు. మార్చి 16 నుండి 20 వరకు ఐదు రోజుల పాటు జరిగే ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమలను గురించి నివేదికను సమర్పించారు. ముందుగా వికాస తరంగిణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీశ్రీశ్రీ త్రిదండి పెద్దజియర్ స్వామి వారి పరమపదోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అదే విధంగా అయోధ్య రామాలయ ప్రాణప్రతిషట కార్యక్రమన్ని ప్రత్యక్ష ప్రసారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు నాగుబండి లక్ష్మయ్య, రంగా, ప్రతిష్టా మహోత్సవ నిర్వాహణ కమిటీ సభ్యులు పైడిమర్రి వెంకటనారాయణ, నారాయణరావు, మేళ్ళచెరువు కోటేశ్వర రావు, పందిరి సత్యనారాయణ, గరిడేపల్లి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## వయోజనులందరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

*కోదాడ రూరల్, జనవరి 22 ప్రభాతవార్త*



వయోజనులందరూ ఓటు హక్కు నమోదు చేయించుకోవాలని తహసీల్దార్ సాయగౌడ్ అన్నారు. సోమవారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఉద్యోగులకు నిర్వహించిన డివిజన్ క్రీడా పోటీలను, మహిళా ముగ్గుల పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరనాయక్, ఎంపిడివో విజయశ్రీ, డివిజన్ విద్యాధికారి సలీం షరీఫ్, ఆర్ఐ వెంకట్ నగేష్, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పాతకొట్ల నాగరాజు

*మునగాల, జనవరి 22 ప్రభాతవార్త*



మండల పరిధిలోని కలకోవ గ్రామానికి చెందిన పాతకొట్ల నాగరాజు మాదిగను ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్ను కున్నట్లు ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి జిల్లా ఇంచార్జులు తురగంటి అంజయ్య మదిగ, ఏపూరి రాజు మాదిగలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన నాగరాజు మాట్లాడుతూ తన ఎన్నికకు సహ కరించిన జిల్లా, రాష్ట్ర నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎలాంటి పిలుపునిచ్చినా ప్రతి పిలుపుకు కట్టుబడి ఉద్యమానికి నీతిగా నిస్వార్థంగా పనిచేస్తానని తెలిపారు.

# హిందువుల కల నెరవేరిన వేళ

-రాజాపేటలో అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా అయోధ్య వేడుకలు

-ఐక్యంగా గ్రామాలలో పూజలు, సామూహిక భోజనాలు

-శ్రీరామ నామ జపంతో మార్మోగిన గ్రామాలు

రాజాపేట ప్రభాతవార్త:

హిందువుల కల నెరవేరిన శుభ ఘడియల సమయంలో దాదాపు 5 శతాబ్దాల తర్వాత అయోధ్యలో శ్రీరాముడు ప్రాణ ప్రతిష్ట జరిగిన సందర్భంగా సోమవారం రాజాపేట పట్టణంతోపాటు మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామమంతా కలిసి మొదటిసారి పండుగ చేసుకుని తమ ఆనందాన్ని, భక్తిని, ఐక్యను చాటుకున్నారు. భారతదేశాన్ని తమను కాపాడి నిత్యం ఆశీర్వాదం ఇచ్చేందుకు రాముడు అయోధ్యలో వెలిశాడంటూ హిందువులందరూ బంధువులుగా ఒకే కుటుంబంగా పూజల్లో పాల్గొన్నారు. రాజాపేటలో శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్ద గ్రామస్తులంతా కలిసి ఉదయం కలశపూజ శ్రీ స్వామివారి ఆవాహనం సామూహికంగా కళాశాల ఊరేగింపు గ్రామంలోని అన్ని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు భజనలు, సంకీర్తనలు నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ మఠంల రామేశ్వర్ దాస్, మధుసూదన రావు, పంతులు భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ సీతారామ సమేత లక్ష్మణ ఆంజనేయస్వామి మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కలశాలతో అభిషేకం చేశారు. 108 కలశాలతో భక్తులు స్వామివారికి అభిషేకం చేశారు. 108 కళాశాలతో భక్తులు స్వామి వారికి అభిషేకం చేశారు. అనంతరం ప్రత్యేక ఎల్ఈడీ స్క్రీన్ వద్ద భక్త జనులందరూ అయోధ్య శ్రీ రామ ప్రాణ ప్రతిష్ట లైవ్ ప్రోగ్రాంని తిలకించారు. వేద ఆశీర్వచనం పొందిన తర్వాత సామూహికంగా భోజనాలు చేశారు. రాత్రి శ్రీరామనామ ఆకారంలో ఆలయాల్లో దీపాలు వెలిగించారు. ప్రతి ఒక్కరూ తమ ఇండ్లలో ఐదు దీపాలు వెలిగించి 108 సార్లు రామనామ జపం చేసి, హనుమాన్ చాలీసా





పారాయణం చేశారు. మొట్ట మొదటిసారి ఊరంతా పండుగ జరుపుకున్నారు. ఉదయం నుండి రాత్రి వరకు 12 గంటల వరకు శ్రీరామ నామ జపంతో ప్రత్యేక పూజలతో గ్రామాలన్నీ మార్మోగాయి. ఈ కార్యక్రమం సందర్భంగా కాషాయ తోరణాలు ఇంటింటికి శ్రీరామ నామ ముద్రలు జెండాలు ప్రత్యేక ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకున్నారు. బాణాసంచాలు పటాకులతో సంబరాలు జరుపుకున్నారు. దీపావళి పండుగను మైమరిపిస్తూ దీపాలు వెలిగించుకున్నారు. రాజాపేట రాజవంశీయ కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

# వినియోగదారుల వద్దకే సేవలు

నల్లగొండఅర్బన్, జనవరి 22,ప్రభాతవార్త



నల్లగొండ పట్టణంలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ పైన ఐ.ఐ.యఫ్.యల్ (ఎఐఈఒ) గోల్డ్ లోన్ హోం సర్వీసును రీజినల్ మేనేజర్ యం.యస్. సుశీల్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టమర్లకు వారి ఇంటి వద్దకే వచ్చి సర్వీసులు అందించడం జరుగుతుందని చెప్పారు. కరిష్టర్ లోను మరియు తక్కువ వడ్డీ అందించడం జరుగుతుందని ఎలాంటి అదనపు చార్జీలు ఉండవని ఉండవని సుశీల్ కుమార్ తెలిపారు. ట్రైనింగ్ మేనేజర్ వి.శ్రీనివాస్, ఆపరేషన్ మేనేజర్ కె.అశోక్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## అదర్శ పాఠశాలలో ఎస్ఎంసీ ఎన్నికకు అహ్వానం

నిడమనూరు, జనవరి 22, ప్రభాతవార్త:

నిడమనూరు మండల కేంద్రంలోని అదర్శ పాఠశాలలో ఈ నెల 24న పాఠశాల అవరణలో ఎస్ఎంసీ (స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ) ఎన్నిక నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రంజిత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎన్నికలో 6వ తరగతి నుంచి 8వ తరగతి చదివే విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనాలని తెలియజేశారు. ఈ ఎన్నికకు విద్యార్థుల తల్లిదండ్రులు ఈ నెల 24న 11గంటలకు పాఠశాలకు వచ్చి విద్యా యాజమాన్య కమిటీ ఎన్నికల్లో పాల్గొనాల్సిందిగా ప్రిన్సిపాల్ కోరారు.

# కోతుల బెడదను నివారించండి మహాప్రభో..

...కోతులబారిన పడి గాయాలపాలైన గువమ్మ

..నివారణ చర్యలు తీసుకోవాలంటున్న ఉప సర్పంచ్ రాంబాబు

పెన్‌పహాడ్,22జనవరి,ప్రభాతవార్త:

మండలంలోని వివిద గ్రామాల్లో కోతుల బెడద అధికంగా ఉండటంతో మహిళలు, పిల్లలు ,వృద్ధులను గాయపరుస్తూ వానరాలు విచ్చలవిడిగా సంచారం చేస్తున్నాయి.మండలంలోని దోసపహాడ్, లింగాల,అనాజిపురం , నారాయణ గూడెం, నాగులపాటి అన్నారం, పెన్‌పహాడ్, సింగారెడ్డిపాలెం, గాజుల మల్లాపురం ,చీదెళ్ల తంగెళ్ల గూడెం ,మాచారం గ్రామాలలో కోతులు స్వైరవిహారం చేస్తూ, పలువురిని గాయపరిచాయి ఇండ్లల్లోంచి బయటికి రావాలంటే పిల్లలు , వృద్ధులు భయపడుతున్నారు.అంతేకాకుండా ఇండ్లలోని చొరబడి వస్తువులు,తినుబండాలు, ఇతర ఆహార పదార్థాలను ,బట్టలను చిందరవందర చేస్తూ బీభత్సం సృష్టిస్తున్నాయి. పాఠశాలకు వెళ్లే చిన్న పిల్లను గాయపరుస్తూ వారి చేతిలో ఉన్న వస్తువులను లాక్కుంటున్నాయి. ఇంత జరుగుతున్నా పట్టించుకునేవారు లేకపోవడంతో ,కోతుల బెడదను నివారించే



వారే లేరా అని గ్రామాలలోని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కోతుల బెడను నివారించి, తమ ప్రాణాలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.కోతుల నివారణకు చర్యలు తీసుకోవాలి: దోసపహాడ్ ఉపసర్పంచ్ కొండేటి రాంబాబు గ్రామంలో వానరాల సంచారం బాగా పెరిగిపోయి గ్రామంలో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ఇంత జరుగుతున్నా ప్రజా ప్రతినిధులు కానీ , స్థానిక నాయకులు కానీ , సంబంధిత అధికారులుగానీ పట్టించుకోకపోవడం బాధాకరం.వీటిని నివారించి ప్రజల ప్రాణాలను కాపాడాలి.

## మేడి పాపయ్య నాయకత్వంలో మరో పోరాటానికి సిద్ధం కావాలి

పెన్‌పహాడ్,22జనవరి,ప్రభాతవార్త: ఎమ్మార్పిఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య నాయకత్వంలో మాదిగల , ఉప కులాల సమస్యల పరిష్కారం కోసం మరో పోరాటానికి సిద్ధం కావాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నియోజకవర్గం పల్లెటి లక్ష్మణ్ మాది గ పిలుపునిచ్చారు. మహ్మదాపురం గ్రామంలో సోమవారం నిర్వహించిన ఎమ్మార్పిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాదిగల వర్గీకరణ చట్టబద్ధతకై ఏకం కావాలని కోరారు. డప్పు కొట్టే మాదినుండి చెప్పు కుట్టే మాదిగ వరకు ప్రతి ఒక్కరికీ 5వేల రూపాయల పింఛన్ అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం మండల ఉపాధ్యక్షులుగా కొప్పు నగేష్, ప్రధాన కార్యదర్శిగా మామిడి కిరణ్‌లను ఎన్నిక చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా గ్రామానికి చెందిన గ్రామ అధ్యక్షుడిగా మామిడి అరవింద్ , ఉపాధ్యక్షుడిగా కొండేటి వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా కొండేటి నవీన్‌లతోపాటు సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జానయ్య, నాయకులు గోపి, రవి, రమేష్, సుదర్శన్,రాజేష్, శ్రీకాంత్, సందీప్, ప్రశాంత్, సాలెం, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు

# అయోధ్య మందిర బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవం

నిడమనూరు, జనవరి 22, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి అలయంలో అయోధ్య మందిర బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా నిడమనూరు మండల కేంద్రంలో అలయ ప్రధాన అర్చకులు అధ్వర్యంలో నిర్వహించిన రామభజాన కీర్తనలు ఊరేగింపు కార్యక్రమాలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం అనంతరం విశ్వహిందు పరిషత్ అధ్వర్యంలో ఇంటింటికి అయోధ్య బాల రాముని పంపిణీ చేశారు. యూత్ అధ్వర్యంలో భారీగా ర్యాలీ నిర్వ హించారు. అదేవిధంగా మహాఅన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్య క్రమంలో కృష్ణాచారి, శ్యామ్, మహేష్, రాము, గౌరు సాయి, కంచనపల్లి రవీందర్‌రెడ్డి, రాజు, జామమ్, మహేష్, బాబు, అవుల నరేందర్, మోహన్,



కృష్ణ, రామచందర్, శాంతి, సాయిబాబు, పీరయ్య, రవి, శ్రీను, ఈశ్వర్, శంకర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేటలో గోపూజ చేసిన భక్తులు

రాజాపేట ప్రభాతవార్త: రాజాపేట మండల కేంద్రంలో శ్రీ రామకృష్ణ ఆలయం వద్ద సోమవారం భక్తులు గోపూజ చేశారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామ కృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో మహిళలు ఇతర భక్తులు మంగళహారతులతో గోవును పూజించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు గోపూజతో కలిగే లాభాలను ఆలయ అర్చక స్వాములు వివరించారు.

## ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రంలో గ్రామమంతా కలిసి సోమవారం అయోధ్య శ్రీరామ విగ్ర ప్రాణ ప్రతిష్ట సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొని పూజలు నిర్వహించి, స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమాలలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అష్టోత్తర పూజలు నిర్వహించిన తర్వాత ఆశీర్వచనం చేసి స్వామివారి శేష వస్త్రాన్ని పూలమాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. రాజాపేటలో కార్యక్రమం ఘనంగా నిర్వహించడం సంతోషంగా ఉందని, తాను కూడా పూజల్లో పాల్గొనడం ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. భక్తులతో కలిసి మాట్లాడుతూ.. బీర్ల ఐలయ్య ఆలయంలో ఆనందంగా గడిపాడు.



## పూర్వ విద్యార్థుల అత్మీయ సమ్మేళనం

నిడమనూరు, డిసెంబరు 24, ప్రభాతవార్త: నిడమనూరు మండల కేంద్రంలోని విద్యాభారతి ఉన్నత పాఠశాలలో 2004-05 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన 39 మంది పూర్వ విద్యార్థులు ఆది వారం కలుసుకొని అత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ 19 స వత్సరాల తరువాత బాల్య మిత్రులు మళ్లీ ఇదే పాఠశాలలో కలుసుకొని తమ మధురానుభూతులను నెమరు వేసుకోవడం అనందంగా ఉందన్నారు. గురువులతో పాటు విద్యా ర్థులు అప్పటి తీపి జ్ఞాపకాలను పంచుకుంటూ అత్మీయంగా పల కరించుకున్నారు. విద్యార్థుల ఉన్నతిని తెలుపుతుంటే చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. గురువులు చూపించిన సన్మార్గంలో నడిచి ప్రస్తుతం ప్రతి విద్యార్థిని, విద్యార్థులు వివిధ వృత్తుల్లో, ప్రభుత్వ ఉద్యోగాల్లో కొనసాగుతూ అనంద జీవితాన్ని గడుపు తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థుల ప్రేమకు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. అనంతరం గురువులను సన్మానించారు. కార్యక్రమంలో అప్పటి ప్రధానోపాధ్యాయులు అలుగుల వెంకటరెడ్డి, నాతి శ్రీనివాస్, ఎ. శ్రీనివాస్, రాధాకృష్ణ, మురళీధర్‌రెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్‌తో పాటు ఉపాధ్యాయురాలు సుక్కుబాయి, రఫియా, పూర్వ విద్యార్థులు చల్లా నాగరాజు, యాదేష్, వినయ్, మహేష్, కొమ్మగోని శ్రీనివాస్, సంజయ్, నజీర్, అంజనేయులు, నగేష్, సర్వయ్య, రఫీ, రవి, రామయ్య, శ్రీనివాసచారి, సధ్యారాణి, లక్ష్మి, సునిత, నవ్య, శ్వేత, సంధ్య తదితరులు ఉన్నారు.

## రాములవారి ప్రత్యేక పూజలు

*చిట్యాల, జనవరి 22, ప్రభాతవార్త:*



అయోధ్యలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా స్థానిక శివాలయంలో శ్రీరామునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి దౌలతాబాద్ వాసుదేవ శర్మ ఆచార్యత్వంలో జరిగిన ఈ పూజా కార్యక్రమంలో దేవాలయ కమిటి అధ్యక్షులు రంగా వెంకటేశ్వర్లు, బుస శ్రీనివాస్, రంగా వీరయ్య, గంజి గోవర్థన్, ఇరుకుల్ల శ్రీను, బొబ్బలి శివ, మెండే శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు అన్నదాన కార్యక్రమం

*చిట్యాల, జనవరి 22, ప్రభాతవార్త:*



అయోధ్యలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా స్థానిక కనకదుర్గ అమ్మవారి దేవాయలంలో సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జ్యానియర్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటి చైర్మన్ శీలా సత్యనారాయణ, డైరెక్టర్లు గంజి వెంకటేశం, పోకల అచ్చాలు, బుద్ద విమల కృష్ణమూర్తి, సాయిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, జిట్టా శేఖర్, వరకాంతం నర్సిరెడ్డి తదితరులు ఉన్నారు.

## ఆకట్టుకున్న విద్యార్థుల వేషాధారణ

*నడిగూడెం, జనవరి 22 ప్రభాతవార్త*



అయోధ్యలో బాల రాముడి ప్రతిష్టను పురస్కరించుకుని స్థానిక శ్రీ సాయి పబ్లిక్ స్కూల్‌లో సోమవారం విద్యార్థులు నిర్వహించిన వేషధారణ ఆకట్టుకుంది. సీత, రామ, లక్ష్మణ, హనుమంతుడి వేషధారణలో విద్యార్థులు అలరించారు. రామాయణంలోని పలు ఘట్టాలను విద్యార్థులు ప్రదర్శించిన తీరు చూసేవారిని ఆకట్టుకుంది. పురాణాలు, ఇతిహాసాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతిభ కన బర్చిన విద్యార్థు లకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బుస్సా సులోచన, కరస్పాండెంట్ మహేష్ పాల్గొన్నారు.

## శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం

*మర్రిగూడ, జనవరి 22 ప్రభాతవార్త*



అయోధ్యలో బాలరాముడి విగ్రహా ప్రాణ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా మండల పరిధిలోని యరుగండ్లపల్లి గ్రామంలోని శ్రీ రామ లింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం గ్రామస్తులు పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అంతకు ముందు శ్రీరాముడి విగ్రహాన్ని గ్రామంలో ఊరేగింపుగా పల్లకిలో తీసుకువచ్చి ప్రతిష్టించారు. ఈ కార్యక్రమంలో రాందాసు శ్రీనివాస్, కుక ౭డపు యాదయ్యగౌడ్, పంగ యాదయ్య, అజిలాపురం శేఖర్, జమ్ముల వెంకటేష్‌గౌడ్, రామిడి శేఖర్, బీరం శ్రీనివాస్, శ్రీశైలం, మహేష్, గడ్డం రాములు, పాఠశాల విద్యార్థులు తదితరులు

## ఎమ్మెల్సీ ఓటు నమోదుకు ధరఖాస్తులు చేసుకోవాలి

*మునగాల, జనవరి 22 ప్రభాతవార్త*

వరంగల్, ఖమ మ్మం, నల్లగొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గం ఎన్నికల్లో అర్హులైన పట్ట భద్రులంతా ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ ఆంజనేయులు తెలిపారు. గతంలో ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదు చేసుకున్న వారు కూడా తిరిగి ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. 2020, నవంబర్ 1 కంటే ముందుగా పట్టభద్రులైన వారంతా ఫారం 18 ధరఖాస్తులో ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు. ధరఖాస్తు ఫారంతో పాటు ఆధార్, డిగ్రీ, మొబైల్ నెంబర్, ఈమెయిల్ అడ్రెస్, ఒక పాస్‌ఫోటో జత పరుస్తూ తహసీల్దార్ కార్యాలయంలో అందజేయాలన్నారు. ఫిబ్రవరి 6వ తేదీ వరకు ధరఖాస్తులు చేసుకోవాలన్నారు.

## మంత్రి కోమటిరెడ్డిని కలిసిన మాజీ ఎంపిపి లఫంగి వజ్రమ్మ సాగర్

*మర్రిగూడ, జనవరి 22 ప్రభాతవార్త*



మండల మాజీ ఎంపిపి లఫంగి వజ్రమ్మ సాగర్ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని సోమవారం హైద్రాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మండలాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని కోరారు.

## సీతారాముల ఊరేగింపు

*చండూరు,22జనవరి,ప్రభాతవార్త:*



అయోధ్యలో బాలరాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా చండూరు మున్సిపాలిటీలో గల సీతారామ ఆలయం వద్ద సోమవారం అత్యంత భక్తి శ్రద్ధలతో ఆలయ పూజారి శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అదేవిదంగా ఆంజనేయ స్వామి ఆలయం వద్ద అత్యంత భక్తి శ్రద్దలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కనకదుర్గమ్మ దేవాలయంలో ఆలయ పూజారి హరికృష్ణ శర్మ, శివాలయం వద్ద ముస్నా తిరుపతయ్య పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో భారీ ఎత్తున నిర్వహించారు.సీతా రాముల విగ్రహాలను పల్లకిలో చండూరు పట్టణంలోని పు వీధులలో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోమటి వీరేశం, పందుత సత్యంగౌడ్, కొంపెల్లి అచ్చాలు గౌడ్, రావిరాల నగేష్, ఇడికుడ శేఖర్ ,తదితరులు పాల్గొన్నారు.

## మహిళ మెడలో గొలుసు చోరీకి యత్నం

**...చోరీకి పాల్పడ్డ వ్యక్తిని పట్టుకున్న గ్రామస్తులు**

*మోతె,22జనవరి,ప్రభాతవార్త:*

గుర్తు తెలియని వ్యక్తి మహిళ మెడలో గోలుసు చోరీ చేస్తుండగా, ఆ మహిళ కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి పట్టుకుని దేహశుద్ధి చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌లో అప్పజెప్పారు. ఈ సంఘటన మండల పరిధిలోని రావికుంట తండాలో సోమవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ఒక గుర్తు తెలియని వ్యక్తి భూక్యా బుబా ఇంటిలోకి ప్రవేశించి తనవద్ద ఉన్న కర్చిఫ్‌తో ఆమె ముఖంపై వేసి ముక్కు మూసి మెడలో ఉన్న గొలుసు తెంచేందుకు ప్రయత్నించగా, ఆమె కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి అతడిని పట్టుకున్నారు. అతని వివరాలు అడుగగా సరైన సమాధానం చెప్పకపోడవంతో సర్పంచ్ బూక్యా మల్సూర్ స్థానిక ఎస్ఐకి సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి అతన్ని పట్టుకెళ్లినట్లు తెలిపారు.

## పలు దేవాలయాలలో పూజలు

*చండూరురూరల్,22జనవరి,ప్రభాతవార్త:*



అయోధ్య రామ మందిరంలో బాల రాముని ప్రాణ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా సోమవారం బోడంగిపర్తి గ్రామంలోని పలు దేవాలయాలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రామనామ స్మరణ చేస్తూ భజన కార్యక్రమాలు నిర్వహించారు. కొన్ని సంవత్సరాల దేశ ప్రజల చిరకాల కోరిక తీరినందుకు ఆనంతం వ్యక్తం చేశారు. అనంతరం భక్తులకు ఆలయ పూజారు తీర్థ ప్రసాదాలను అందించారు.భక్తులు ఆనందంతో ,భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించి , దీపాలు వెలిగించారు.అయోధ్య అక్షింతలను తలపైచల్లుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు,చిన్నారులు, యువకులు ,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణి

*మోతె,22జనవరి,ప్రభాతవార్త:*



ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని పాఠశాల ప్రధానోపాద్యాయులు అనంతుల వెంకన్న అన్నారు. సోమవారం మండల పరిధిలోని బుర్కచర్ల ప్రాథమిక ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు రాఘవపురం గ్రామానికి చెందిన ఆర్ఎంపి చాంద్ పాషా 5వేల రూపాయల విలువ గల నోట్ బుక్స్ , పెన్నులు, పెన్సిల్స్ అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాద్యాయులు మాట్లాడుతూ యువకులు ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం అభినంద నీయం అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటునన విద్యార్థు లను ప్రోత్సహించడం హర్షించదగ్గ విషయం అని, వీరి సేవా కార్య క్రమాన్ని పలువురు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు సింహాద్రి, రాము, సురేష్, అరుణ, చాంద్‌పాషా కుటుంబ సభ్యులు , విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.

## వరి నేరుగా విత్తే పద్దతిపై రైతులకు శిక్షణ

*మోతె,22జనవరి,ప్రభాతవార్త:*



వరి నేరుగా విత్తే పద్దతిపై ఐటిసి, ఎంఎస్‌కె గ్రీన్‌క్రాస్ మండల కోఆర్డినేటర్ భూక్య వెంకన్న సోమవారం మండల కేంద్రంలో రైతులకు శిక్షణ కార్యక్రమంలో అవగాహన కల్పించారు. డిఎస్ఆర్ పద్దతి రైతులకు చాలా సులభంగా ఉంటుందని, ఖర్చు తగ్గి అధిక ఆదాయం పొందవచ్చన్నారు. గట్ల వెంబడి జమాయిల్ మొక్కలు నాటి రైతులు అధిక ఆదాయం వచ్చని తెలిపారు.ఈ మొక్కల ధర టన్నుకు 5వేలకు పైగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కట్ట వెంకట్‌రెడ్డి, సామా రామ్‌రెడ్డి, బొడ్డు నరసయ్య, బొక్క రామచంద్రారెడ్డి, బొక్క లింగారెడ్డి,మల్లయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రామాలయం వద్ద ప్రత్యేక పూజలు

మోతె,22జనవరి,ప్రభాతవార్త:



అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా సోమవారం మండల కేంద్రంతో పాటు ,మండల పరిధిలోని వివిద గ్రామాలో రామాలయాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిదంగా భజన కార్యక్రమాలు నిర్వహించి జై శ్రీరామ్ అంటూ నామస్మరణ చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. వందల సంవత్సరాలనాటి భారతీయుల కల నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## రాముని మార్గంలో నడుద్దాం

నల్లగొండ అర్బన్, జనవరి 22, ప్రభాతవార్త:

అయోధ్యలో భవ్య రామమందిరంలో బాలరాముడు ప్రాణప్రతిష్ట సందర్భంగా సోమవారం నల్లగొండలోని పానగల్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాయలంలో ప్రత్యేక పూజలు నిర్వహించే అయోధ్య ప్రత్యేక్ష ప్రసారం తిలికిస్తూ భజనలు, రామనామ సంకీర్తనలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూకల నరసింహారెడ్డి మాట్లాడుతూ అయోధ్య జన్మస్థానాన్ని తిరిగి స్వాధీనం చేసుకొని అక్కడ భావ్యమైన రామమందిరాన్ని పునర్నిర్మించడానికి నిరంతర ప్రయత్నం సాగుతుందని 500 సంవత్సరాల కల నేటితో తీరిందని అన్నారు. ఈ విషయమై స్వాతంత్రానికి ముందు నుండి సాగుతూవచ్చిన న్యాయపోరాటాన్ని కొనసాగించారు. రామజన్మభూమి విముక్తి కోసం ప్రజా ఉద్యమం 1980 తరువాత ఊపందుకుంది. అప్పటి నుండి మూడు దశాబ్దాలపాటు సాగిందన్నారు. చివరికి 30 సంవత్సరాల సుదీర్ఘమైన న్యాయపోరాటం తరువాత 2019 నవంబర్ 9న అన్ని సాక్ష్యాధారాలు క్షుణ్ణంగా పరిశీలించిన సుప్రీం కోర్టు సముచితమైన, సంతులితమైన తీర్పును విలువ వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా



కార్యదర్శి పోతేపాక సాంబయ్య, మీడియా ఇంచార్జి పెరిక మునికుమార్, శ్రీకాంత్, మహేష్, యాదగిరి, నర్సింహ్మా, రమేష్, రామస్వామి, వెంకన్న, సుజాత, లక్ష్మి, గీత, కవిత, రజిని, రూప, ఆలయ కమిటి సభ్యులు, ప్రజాప్రతినిధులు,ఆలయ పూజారి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అన్నదాన కార్యక్రమం

నల్లగొండ అర్బన్, జనవరి 22, ప్రభాతవార్త:



అయోధ్యలో సోమవారం శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ట మహోత్సవ సందర్భం గా నల్లగొండ పట్టణంలోని 45వవార్డు ప్రకారం బజార్ కూర గాయల మార్కెట్‌లో బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని నాగం వర్షిత్‌రెడ్డి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయోధ్యలో రామ మందిరం ఏర్పాటుతో భారతీయుల చిరకాల నెరవేరిందని తెలుపుతున్నారు. 500 సంవత్సరాల నాటి కల నెరవేరిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## దండు నాగేశ్వర్‌రావు బృందంను ఘనంగా సన్మానించిన విలేకరులు

నాగార్జునసాగర్, జనవరి 22,ప్రభాతవార్త:



శ్రీ విఘ్నేశ్వర కళాపరిషత్ అర్కెస్ట్రా వ్యవస్థాపకులు జూనియర్ ఏఎన్‌ఆర్ దండు నాగేశ్వర్‌రావు,నాగూర్ బిలను నాగార్జునసాగర్ విలేకరులు శాలువాతో ఘనంగా సన్మానించారు. పైలాన్ కోదండ రామాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో దండు నాగేశ్వర్‌రావు కళాబృందం భక్తి పాటలు ఆలపించారు. ఈ సందర్భంగా కోదండ రామాలయం కమిటి మెంబర్ స్థానిక విలే ఖరి కుక్కుడాల మల్లికార్జున్ మాట్లాడూత సంగీతంలో దండు నాగేశ్వం రావు చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. అనంతరం నామా లింగయ్య మాట్లాడుతూ జూనియర్ ఏఎన్‌ఆర్‌గా గాయకునిగా దండు నాగేశ్వర్‌రావు మంచిపేరు తీసుకొస్తున్నారని సాహిత్యం పై ఉన్న సేవలను గుర్తించి సన్మానం చేశామన్నారు. అనంతరం జర్నలిస్టు శ్యామ్ మాట్లాడుతూ నాగేశ్వర్‌రావు గాయకుడిగా నటుడిగా డైరక్టర్‌గా ఎంతో పేరు సాధించారని ఆయన సంగీత ప్రపంచంలో మరింత ముందుకు పోవాలని కొనియాడారు. అనంతరం మత్స్యకార సంఘం నాయకులు జర్నలిస్ట్ ఆప్పారావు మాట్లా డూత దండు నాగేశ్వర్‌రావు పేరు రెండు తెలుగు రాష్ట్రాలలో మార్మోగు తుందన్నారు. సినీ ప్రపంచం ఆయన గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కొనియాడారు. ఈకార్యక్రమంలో నాగు అంజిబాబు పాల్గొన్నారు.

## కళాకారులకు డప్పుల పంపిణీ

చిట్యాల రూరల్,జనవరి 22, ప్రభాతవార్త:



చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన శ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ కోలాట బృందం మహిళా కళాకారులకు సోమవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు కోనేటి యాదగిరి, గ్రామశాఖ అధ్యక్షులు చెరకు సైదులు, సోషలన మీడియా ఇంచార్జి పట్ల జనార్ధన్, కాంగ్రెస్ మండల నాయకులు బొడ్డు శ్రీను, కురుపతి లింగయ్య, చెరుకు యాదమ్మ, మేడబోయిన శ్రీనివాస్, గంగాపురం వెంకన్న, చెరుకుశంకర్, కురుపతి యాదయ్య, కోరబోయిన వాణి, మేడి మణెమ్మ, కురుపతి రాధిక, జనపాల అండాలు తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు

నాగార్జునసాగర్, జనవరి 22,ప్రభాతవార్త:

కోదండ రామాలయంలో ఆలయ అర్చకులు వెంకట శివకుమార్ శర్మ ఆధ్వర్యంలో రాములోరికి ప్రత్యేక పూజలు అర్చకులు వెంకటశివ కుమార్ శర్మ ఘనంగా ప్రారంభించారు. రామభక్త దండుతో ఆలయం మొత్తం జైశ్రీరామ్ జయరామ జయ జయ రామ అంటూ మార్మోగింది. అయోధ్య బాల రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకొని భక్తులు వీక్షించడానికి ప్రత్యేక డిజిటల్ టివిని ఏర్పాటు చేశారు. పైలాన్ కాలనీ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బాలరాముని భక్తిశ్రద్దలతో వీక్షించారు. అనంతరం దేవాలయ కమిటి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ జరిగింది. సాయంకాలం శ్రీరాములోరి శోభయాత్ర నిర్వహించడం జరిగింది.



ఈకార్యక్రమంలో సత్యనారాయణరెడ్డి, నాట్కో శ్రీను, నరసింహారావు, హెడ్ మాస్టర్ రాములు, గంజి శ్రీను, కేదారి నాగరాజు, ఎర్రబోయిన రాజు, చేతన్, వివేక్‌వర్ధన్, అనిల్, గోపి, నాగరాజు, నరేష్, మల్లికార్జునరావు, వర్మ ఏడుకొండలు, శ్రీనివాస్‌రావు తదితరల భక్త బృందం పాల్గొన్నారు.

## సర్పంచులు పదవీకాలం పెంచాలని వినతి

దేవరకొండ,22జనవరి,ప్రభాతవార్త:



ఈ నెలలో ముగుస్తున్న తమ పదవి కాలాన్ని పొడిగించాలని ,ప్రత్యేక అధికారులను నియమించే ఆలోచన విరమించుకోవాలని రాష్ట్ర సర్పంచుల ఫోరం మహిళా అధ్యక్షురాలు ,స్టేట్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జూలూరి ధనలక్ష్మి బాలనారాయణ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు భూమన్న యాదవ్, రాష్ట్ర కమిటి సభ్యులతో కలిసి హైద్రాబాద్‌లోని స్టేట్ ఫైనాన్స్ కమిషన్ స్మీతా సబర్వాల్‌ను కలిసి వినతి పత్రం అందజేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ధనలక్ష్మి మాట్లాడుతూ 16 నెలలుగా పెండింగ్‌లో ఉన్న ఎస్‌ఎఫ్‌సి నిధులను విడుదల చేసి , పెండింగ్ బిల్లులు వెంటనే జమ చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు ఆమె తెలిపారు.

## ట్రాక్టర్ బోల్తాపడి వ్యక్తి మృతి




**దేవరకొండ,22జనవరి,ప్రభాతవార్త:**



ట్రాక్టర్ బోల్తాపడి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని కొండ భీమనపల్లి గ్రామ పంచాయతీ పరిధి లోని బొల్లిగుట్ట తండా వద్ద సోమ వారం ఉదయం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొండమల్లేపల్లి మండలం దోనియాల గ్రామానికి చెందిన ఇరగదిండ్ల ప్రవీణ్(25) తమ పనుల నిమిత్తం అక్కడికి వచ్చి ట్రాక్టర్‌ను నిర్లక్ష్యంతో అతివేగంగా నడపడంతో అదుపుతప్పి బోల్తాపడింది. దీంతో ప్రవీణ్ కుడి చెయ్యి, ఎడమ కాలుకు గాయాలు అయ్యి తీవ్ర రక్త స్రావం కావడంతో అక్కడిక్కడే మృతి చెందినట్లు దేవరకొండ ఎస్ఐ సతీష్ తెలిపారు. మృతుడికి భార్య అరుణ , ఒక కుమార్తె ఉన్నారు. ఈ ఘటనపై మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

## ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య

దేవరకొండ,22జనవరి,ప్రభాతవార్త:



పట్టణంలోని హనుమాన్ నగర్‌లో భూషరాజు రాణి అనే మహిళ ఇంటిలో చున్నితో ఫ్యాన్‌కు ఉరి వేసు కుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం ఉదయం చోటు చేసుకుంది. ఎస్ఐ సతీష్ తెలిపిన వివరాల మేరకు మృతురాలు 2సార్లు వివాహం చేసుకుని విడాకులు తీసుకున్నది.తమ పని నిమిత్తం హన్మకొండ లోని ఓ క్లాత్ షోరూంలో పని చేస్తూ జీవనం సాగిస్తున్నది. అక్కడ సుమన్ అనే వ్యక్తితో స్నేహం ఏర్పడింది.కానీ కొన్ని రోజుల తరువాత సుమన్ ఆమెపై హన్మకొండ పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టి ఆమెను అక్కడి నుండి తీసుకెళ్లి ఆమె వద్ద ఉన్న 10 గ్రామాల బంగారం, రూ.లక్ష నగదు ఎత్తుకెళ్లాడు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఆమె చున్నితో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ సతీష్ వెల్లడించారు. ఈ మేరకు మృతురాలి తల్లి భూషరాజు కలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో ఇరువురి మృతి

## ఒకరికి స్వల్ప గాయాలు

అనంతగిరి, జనవరి 22 ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదంలో ఇరువురు మృతి చెందగా మరొకరు స్వల్పంగా గాయపడిన సంఘటన సోమవారం మండల పరిధిలోని శాంతినగర్ శివారు శివాలయం వద్ద చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హుజూర్‌నగర్ మండలం మాధవరాయినిగూడెం గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు పుట్టపాక నరసింహరావు తన భార్య నాగరాణి35), నాగరాణి అక్క కొడకు మోదాల యశ్వంత్(8)లు ఖమ్మంలో జరిగే ఒక శుభకార్యానిక ద్విచక్రవాహనంపై వెళ్తుండగా శాంతినగర్ శివారు శివాలయం వద్దకు రాగానే కోదాడ నుండి ఖమ్మం వైపు అతి వేగంగా, నిర్లక్ష్యంగా వచ్చిన లారీ ద్విచక్రవాహనాన్ని వెనుక నుండి ఢీకొట్టడంతో నాగరాణి, యశ్వంత్‌లకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. నర్సింహరావుకు స్వల్ప గాయాలయ్యాయి. నరసింహరావు ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# ఆలయాల్లో ప్రాణ ప్రతిష్ట మహోత్సవాలు

నడిగూడెం, జనవరి 22 ప్రభాతవార్త



మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లోని వైష్ణవ ఆలయాల్లో అయోధ్యలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట మహోత్సవం సోమవారం అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక శ్రీ కోదండరామస్వామి, ఆంజనేయస్వామి, రత్నవరం, సిరిపురం, వల్లాపురం, వేణుగోపాలపురం, రామాపురం, శ్రీరంగాపురం తదితర గ్రామాల్లోని దేవాలయాల్లో ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కన్నులవిందుగా తిలకించారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు, రాజశేఖరశర్మ ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. భక్తులు ఉదయాన్నే ఆలయాలకు చేరుకున్నారు. అయోధ్య నుండి పంపించిన అక్షింతలను ఆలయ అర్చకులు భక్తుల శిరస్సులపై వేశారు. అయోధ్యలో ఏ సమయ ంలో ప్రాణ ప్రతిష్ట మహోత్సవం జరిగిందో అదే సమయానికి మండలంలోని వివిధ ఆలయాల్లో ప్రాణ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించారు. దీపాలను వెలిగించారు. ఇళ్ల గుమ్మాల ముందు, దేవుడి వద్ద, తులసి కోటల వద దీపాలను వెలిగించి అక్షింతలను శిరస్సులపై వేసుకున్నారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

# అమరుల ఆశయాలను సాధించాలి

నడిగూడెం, జనవరి 22 ప్రభాతవార్త



మండలంలోని కరివిరాల గ్రామంలో సోమవారం సిపిఎం నాయకులు, దివంగత గట్టు గోపాలకృష్ణయ్య వర్ధంతిని పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన స్మారకస్థూపం వద్ద పూలమాలలతో నివాళులు అర్పించారు. ఆ పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లా డుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో, ప్రజా ఉద్యమాల్లో ఆయన నిర్వహించిన పాత్ర ఎనలేనిదన్నారు. భూస్వామ్య వ్యవస్థ, దోపిడికి వ్యతిరేకంగా దున్నే వాడికే భూమి ఇవ్వాలని ప్రజా పోరాటాలను నిర్వహించారన్నారు. ఆయన ఆశయాలు నేటి తరానికి ఆదర్శం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎస్‌కె మస్తాన్, కేశగాని భద్రయ్య, రాంరెడ్డి, సర్ధార్, సతీష్‌రెడ్డి, వెంకటరెడ్డి, శ్రీనివాస్, కోటిరెడ్డి, నారాయణ, పుల్లయ్య, పాషా, నజీర్, లాలు, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్యలో ప్రాణ ప్రతిష్ట సందర్భంగా రామాలయాలలో ప్రత్యేక పూజలు

గుర్రంపోడ్, జనవరి 22, ప్రభాతవార్త:



అయోధ్యలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా మండలంలోని పలు గ్రామాలలో రామాలయాలు భక్తుల ప్రత్యేక పూజతో డప్పు వాయిద్యాల మధ్య సాయంకాల సమయంలో సీతారామ స్వామి విగ్రహాలతో ఊరేగింపులు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పురోహితులు నిమ్మగడ్డ సత్యనారాయణ శర్మ మాట్లాడూత అయోధ్యలో రామ మందిరాన్ని నిర్మించాలన్న తపనను ఎన్నో ఏళ్ళ తరబడి ఎదురు చూస్తున్న దేశ ప్రజల ఆకాంక్ష నేటికి నెరవేర్చడంతో గ్రామాలలో సీతారామచంద్రస్వామి కళ్యాణాలను సాయంకాల వేళ మహిళలు దీపారాధన చేసి ప్రతిష్ట సందర్భంగా గ్రామాల్లో ఒక పండుగ వాతావరణం నెలకొన్నదని అన్నారు. ఈ సందర్భంగా పలు దేవాలయాల్లో అన్నదాన కార్యక్రమాలు భజన కోలాటాలతో స్వామివారిని మనస్సులో జైశ్రీరామ్ జై శ్రీరామ్ అంటూ నామ స్వరాలతో గ్రామాలు మార్మోగినాయి. ఈ కార్య క్రమంలో గ్రామ సర్పంచి గట్టుపల్లి నిర్మల మణిపాల్‌రెడ్డి, గ్రామ పెద్దలు, వెంకటాపురం అచ్చాలు, బైరెడ్డి సత్యనారాయణ, మాసిన కొండల్ రెడ్డి, నడ్డి యాదగిరి, గిరి శ్రీను గౌడ్, బొడ్డుపల్లి రాంబాబు, విష్ణు, మహేందర్‌రెడ్డి, మనుకుంట్ల ప్రతాప్‌రెడ్డి, మాలే వెంకట్‌రెడ్డి, గిరి శేఖర్ గౌడ్, జోగు వెంకన్న, గిరి రమేష్ గౌడ్, గిరి వెంకట్‌గౌడ్, గిరి సత్యనారాయణ, మల్లికార్జున్, శరత్, గిరి చిన్న మారయ్య గౌడ్, వెంకటాపురం శ్రీను, యాదగిరి, సత్యనారాయణ, బుచ్చయ్య, తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

# హాలియాలోని పాఠశాలలో ఘనంగా శ్రీరామ ఉత్సవ కార్యక్రమం






హాలియా, ప్రభాతవార్త. జనవరి 22:

హాలియా మున్సిపాలిటీలోని టైం పాఠశాలలో సోమవారం అయోధ్య శ్రీరామడి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా శ్రీరామ ఉత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు సీతా రామంజనేయ స్వామి వేషాధారణలో పలువురిని అలరించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మందా నరేందర్‌రెడ్డి, కత్తి కోటిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

**న్యూకిడ్స్ పాఠశాలలో:** హాలియా మున్సిపాలిటీలోని న్యూకిడ్స్ పాఠశాలలో సోమవారం అయోధ్య శ్రీరామడి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా శ్రీరామ ఉత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు సీతారామంజనేయస్వామి వేషాధారణలో పలువురిని అలరించగా ప్రాణప్రతిష్ట సందర్భంగా వేషాధారణలో ఉన్నచిన్నారులకు హారతలను ఇచ్చారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**కృష్ణవేణి పాఠశాలలో:** హాలియా మున్సిపాలిటీలోని కృష్ణవేణి పాఠశాలలో సోమవారం అయోధ్య శ్రీరామడి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా శ్రీరామ ఉత్సవ కార్య క్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు శ్రీరాముని నినాదాలతో హాలియా పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్య క్రమంలో డైరెక్టర్ నిమ్మల లక్ష్మారెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యరుగండ్లపల్లి శ్రీ కంఠ మహేశ్వరస్వామి..

## ఆలయ విస్తరణ కోసం గౌడ సంఘం ప్రత్యేక పూజలు

మర్రిగూడ, జనవరి 22 ప్రభాతవార్త



మండలంలోని యరుగండ్లపల్లి గౌడ, గీత కార్మిక సంఘం సభ్యులు శ్రీశ్రీశ్రీ సురమాంబ కంఠ మహేశ్వరస్వామి ఆలయ విస్తరణ పనుల కోసం సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గతంలో ఆలయ నిర్మాణం గౌడ సంఘం సభ్యుల కోసం ప్రభుత్వ భూమిలో చిన్నపాటి విస్తీర్ణంలో స్వామి వారి గర్భగుడి నిర్మించుకుని గత కొన్నేళ్లుగా సంప్రదాయ పద్దతిలో పూజలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఆలయ విస్తరణ కోసం గ్రామంలోని ప్రతి ఒక్క గౌడ, గీత కార్మిక సంఘం సభ్యులు ఆలయ విస్తరణ, అభివృద్ధి కోసం విరాళాలు ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. అదే విధంగా రాజకీయ నాయకులు, దాతల నుండి విరాళాలు సేకరించి ఆలయ అభివృద్ధి కోసం పాటు పడేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సంఘ పెద్దలు, సభ్యులు కోరారు. ఈ సందర్భంగా సోమవారం చేపట్టిన ప్రత్యేక పూజలో భాగంగా శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం పెద్దలు కుక్కడపు యాదయ్యగౌడ్‌తో పాటు యరుగండ్లపల్లి గ్రామ గౌడ, గీత కార్మిక సంఘం సభ్యులు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు విరాళాలు సమర్పించేందుకు ముందుకు రావాలని, అదే విధంగా పార్టీలకతీతంగా కృషి చేయాలని కోరారు.

# ఆర్థిక సహాయం అందజేత

మర్రిగూడ, జనవరి 22 ప్రభాతవార్త



మండల పరిధిలోని తిరుగండ్లపల్లి గ్రామానికి చెందిన నారోజు జంగయ్యచారి మృతి చెందడంతో సోమవారం నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కళ్లెం జైపాల్‌రెడ్డి అంత్యక్రియల్లో పాల్గొని భాదిత కుటుంబానికి రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందించారు. భాదిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణమాచారి, మండల ప్రధాన కార్యదర్శి సిద్దాపురం జంగయ్య, గ్రామ అధ్యక్షుడు కొలుకులపల్లి శంకర్, ఉడుతల గిరిగౌడ్, నారోజు బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం చేసిన బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి

**హాలియా, ప్రభాతవార్త. జనవరి 22:** అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ట సందర్భంగా బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండు రంగారెడ్డి తనవ్యాపార సంస్థ వైష్ణవి కన్స్ట్రక్షన్‌లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సంస్థలో అయన ప్రత్యేకపూజా కార్యక్రమాలను నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం బుసిరెడ్డి పాండురంగారెడ్డిని పలువురు శాలువాలతో ఘనంగా సన్మానించారు.



# అయోధ్య బాలరాముని ప్రాణ ప్రతిష్ఠ..ప్రత్యేక పూజలు

*మిర్యాలగూడ, జనవరి 22 ప్రభాతవార్త*

అదర్శపురుషుడైన శ్రీరాముని జన్మస్థలం అయోధ్యలో సోమవారం బాలరాముని ప్రాణప్రతిష్ఠ పురస్కరించుకొని మిర్యాలగూడ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లోని వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీరామ, అంజనేయస్వామి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, భజనల అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఉత్సవమూర్తులను పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. మంగళవాయిద్యాలు, డిజే మోతలతో జై శ్రీరామ్ అంటూ రామనామస్మరణతో కోలాట బృందాలు, అపాటలతో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. ప్రతి గ్రామంలో పండుగ వాతావరణాన్ని తలపించేలా భక్తులు పెద్ద సంఖ్యలో దేవాలయాలకు తరలివచ్చి ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులతో పండుగ వాతావరణం నెలకొంది. యువత కాషాయపు జెండాలు చేతబట్టి జై శ్రీరాం అంటూ నినాదాలు చేశారు. అయోధ్య రామ మందిరం ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా సోమవారం పట్టణంలోని





అభయాంజనేయస్వామి, శ్రీకన్యకాపరమేశ్వరి దేవాలయంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) ప్రత్యేక పూజలు చేశారు. అయన వెంట కాంగ్రెస్ నాయకులు గోదాల జానకీరాంరెడ్డి, బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

**ఇందిరమ్మకాలనీలో ప్రత్యేక పూజలు:**

అయోధ్యలోని భవ్య రామమందిరంలో బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని 6వ వార్డు ఇందిరమ్మకాలనీలో అభయఅంజనేయస్వామి విగ్రహం వద్ద కాలనీవాసులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు పులిహోరప్యాకెట్లను పంపిణీ చేశారు. టెంట్, పులిహోర దాత కౌన్సిలర్ సాధినేని స్రవంతిశ్రీనివాస్‌రావు అందజేశారు. ఈ కార్యక్రమంలో వసుపులేటి రాము, నక్కా పాపయ్యముదిరాజ్, పఠాని కృష్ణ, కోలా శ్రీనివాస్, ధర్మానాయక్, ఇస్లావత్ రమేష్‌నాయక్, భాషా, నక్కా శ్రీనివాస్, జె.లక్ష్మణ్‌యాదవ్, కావాలి వెంకన్న, సురేష్, కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక తనిఖీని పారదర్శకంగా చేపట్టాలి: ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి

*మిర్యాలగూడ రూరల్, జనవరి 22 ప్రభాతవార్త*

గ్రామీణ ప్రాంతాల్లోని కూలీల వలసల నియంత్రణతో పాటు వనరుల కల్పన కొరకు ప్రవేశపెట్టిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీపథకంలో చేపడుతున్న సామాజిక తనిఖీలను పారదర్శకంగా చేపట్టాలని మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి అన్నారు. 13వ విడత సామాజిక తనిఖీల్లో భాగంగా 2022 మార్చి నుండి 2023 మార్చి వరకు మండలంలోని 46 గ్రామపంచాయతీలలో సుమారు 8కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన పథకం పనుల పరిశీలనకు వచ్చిన సామాజిక తనిఖీ బృందం సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు ఉపాధిహామీ సిబ్బందితో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో అమె మాట్లాడుతూ సామాజిక తనిఖీ బృందానికి అయా గ్రామాల్లో చేపట్టిన పనుల రికార్డులను అప్పగించడంతో పాటు విఎస్ఎలు గ్రామాల వారీగా పనుల వారీగా క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, కూలీలతో మాట్లాడి గ్రామ సభలు నిర్వహించనున్నందున వారికి పూర్తిగా



సహకరించాలన్నారు. ఉపాధిహామీ సిబ్బంది సామాజిక తనిఖీ బృందాలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ వీరారెడ్డి, ఎస్ఆర్‌పి గంగరాజు, డి అర్‌పీలు, ఎపిఓ కళావతి, కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణాకర్‌రావు, పంచాయతీకార్యదర్శులు, సాంకేతిక, క్షేత్రసహాయకులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ గోవా మద్యం పట్టివేత ఇరువురిపై కేసు నమోదు

## -మిర్యాలగూడ ఎక్సైజ్ సిఐ మహేశ్వర్‌రెడ్డి

*మిర్యాలగూడ క్రైం, జనవరి 22 ప్రభాతవార్త*

గోవా నుండి అక్రమంగా రవాణా చేసి ఇంట్లో నిల్వ చేసిన 34 బాటిళ్ల మద్యాన్ని స్వాధీనం చేసుకొని ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు మిర్యాలగూడ ఎక్సైజ్ సిఐ మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో నిందితుల వివరాలను సిఐ వెల్లడిస్తూ మిర్యాలగూడ పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన గౌరు శివనాగేందర్, గుండా దేవేందర్‌లు గోవా నుండి వివిధ రకాల బ్రాండ్‌ల 34(నాన్‌డ్యూటీపెయిడ్‌లిక్కర్) మద్యం బాటిళ్లను తీసుకొచ్చి ఇంట్లో నిల్వ చేయడంతో సమాచారం తెలుసుకున్న ఎక్సైజ్ సిబ్బంది దాడి చేసి మద్యం సీసాలను, నిందితులను అందుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు



చేస్తున్నట్లు అయన తెలిపారు. అయన వెంట ఎస్ఐలు డి.రామకృష్ణ, ఎస్‌కె పర్వీన్, వై.లావణ్య, సిబ్బంది రాయిరాల అనిల్‌కుమార్, బండారు నరేష్‌కుమార్, చింత ప్రభువరం, మెగావత్ సుభాష్, పెరుగు రమణలున్నారు.

## శ్రీరామ నామస్మరణతో మార్మోగిన రామాలయాలు

*మఠంపల్లి జనవరి 22 ప్రభాతవార్త*

అయోధ్యలో బాలరాముని ప్రాణప్రతిష్ఠ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలలోని రామాలయాలు శ్రీరామనామస్మరణతో మార్మోగాయి. మండలకేంద్రంలోనిరామాలయంలో ఉదయం 7గం.లకు ప్రత్యేక పూజాకార్య క్రమాలు, విశేష అర్చనలు అర ్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం గ్రామంలో సా ్యమివారి గ్రామోత్సవ కార్య క్రమం కన్నుల పండువగా జరిగింది. వీధులన్నీ భక్తజనంతో నిండిపోయాయి. జై శ్రీరామ్ నినాదాలతో మార్మోగాయి. కోలాట భజనలు, వివిధ భక్తి విభావరి కార్య క్రమాలతో గ్రామోత్సవ కార్య క్రమం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. అలయప్రాంగణంలో ప్రతిష్ఠ కార్యక్రమాన్ని వీక్షించేందుకు భారీ ఎల్ఈడి స్రీ ్రన్‌ను ఏర్పాటు చేశారు. అనంతరం 4వేల మంది భక ్తులకు ఉచిత అన్నదాన కార్య క్రమాన్ని దాతలవితరణతో నిర్వహి ్ంచారు. సాయంత్రం గ్రామ ంలో ప్రతి ఇంటి లో దీపారాధన కార్యక్రమాలు నిర ్వహించి బాణసంచా పేల్చారు. ఈ కార్యక్రమాలలో వందలాది మంది మహిళలు, భక్తులు పాల్గొన్నారు.






## బిసి రిజర్వేషన్లు పెంచాలని మంత్రికి వినతి

*మిర్యాలగూడ రూరల్, జనవరి 22 ప్రభాతవార్త*



బిసిల సమస్యలు పరిష్కరించాలంటూ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలగాని వెంకటేష్‌గౌడ్ అధ్వర్యంలో పలువురు నాయకులు సోమవారం రాష్ట్ర బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్‌గౌడ్ మాట్లాడుతూ కుల గణన చేపట్టి బిసి జనాభా ధామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని కోరారు. అనంతరం బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు అర్.కృష్ణయ్య, సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పటేల్ రమేష్‌రెడ్డిని కలిసి బిసి సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుండు నరేందర్‌గౌడ్, చౌగాని వెంకన్న, వినయ్‌లున్నారు.

## మహా ధర్నాను విజయవంతంచేయాండి

*మిర్యాలగూడ, జనవరి 22 ప్రభాతవార్త*



ఫిబ్రవరి 5,6 తేదీల్లో నిర్వహించనున్న మహా ధర్నాను విజయవంతం చేయాలని మిర్యాలగూడ బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అధ్వర్యంలో ఛలో ఢిల్లీ కార్యక్రమం కరపత్రాలను సోమవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అవిష్కరించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ల గడిచినప్పటికీ 50శాతం ఉన్న బిసిలకు న్యాయం జరగలేదన్నారు. జనాభా ధామాషా ప్రకారం 54శాతం రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. బిసిల విద్యా ఉద్యోగ రిజర్వేషన్లపై క్రిమిలేయర్ ఎత్తివేయాలని, బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలని, పార్లమెంట్‌లో బిసి బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి, 5,6 తేదీల్లో ఢిల్లీలో జరిగే పార్లమెంట్ ముట్టడి కార్యక్రమానికి నియోజకవర్గం నుండి భారీ ఎత్తున బిసిలు తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో చిలకల మురళీయాదవ్, శ్రీను, నర్సి ంహ్మా,గంగాధర్, నరేష్, కోల అశోక్, పగిళ్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య రాముని ప్రాణప్రతిష్ఠ సందర్భంగా అన్నదానం

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



యాదగిరిగుట్ట పట్టణంలో విశ్వహిందూ పరిషత్, భజరంగ్దళ్ ఆధ్వర్యంలో అయోధ్య రామ మందిర ప్రాణప్రతిష్ఠ సందర్భంగా సుమారు 4వేల మందికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ అన్నదానం పట్టణంలోని పాత గుండ్లపల్లి హనుమాన్ అలయం వద్ద, బస్టాండ్, కమాన్ వద్ద గల హనుమాన్ అలయం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పి జిల్లా ఉపాధ్యక్షుడు కర్రె ప్రవీణ్, రాఘవుల సాయి, బూడిద నరేష్, కంసాని హరీష్, సూదగాని శివ, సూదగాని ప్రహ్లాద, బుచ్చిబాబు, పల్లెపాటి సంతోష్, ఉపేందర్, శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా మంథనిలో శ్రీరామ భక్తుల శోభయాత్ర

## - పాల్గొన్న వందలాది మంది మహిళలు ఆకట్టుకున్న కోలాటాలు నృత్యాలు

మంథని - ప్రభాతవార్త

అయోధ్యలో బాలరాముని విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట జరిగిన పవిత్ర రోజును పురస్కరించుకుని సోమవారం మంథనిలో శ్రీరాముని భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో శ్రీరాముని శోభయాత్రలో పాల్గొని రాముని కృపకు పాత్రులైనారు. స్థానిక శ్రీ అయ్యప్పస్వామి దేవాలయం నుండి ప్రారంభమైన ఈ శోభయాత్ర పట్టణంలోని ఎరుకలగూడెం, బసా ్టండ్ ఏరియా, అంబేడ్కర్ చౌరస్తా, శ్రీపాదచౌక్, గాంధీచౌక్, లక్ష్మినారాయణస్వామి దేవాలయ ం, రావులచెరువుకట్ట, మందాట, తమ్మిచెం వుకట్ట మీదుగా తిరిగి అయ్యప్పస్వామి దేవాలయానికి చేరుకుంది. ఈ శోభయాత్రలో వందలాది మంది మహిళలు సాంప్రదా చీరల్లో పాల్గొని కోలాటాలు వేశారు. పురుషులు పంచెకట్టులో పాల్గొని శ్రీరాముని భజనలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు సోదరుడు దుద్దిళ్ల శ్రీనుబాబు పాల్గొని శ్రీరాముని ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి రథాన్ని శ్రీనుబాబు నడిపించి తన భక్తిభావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర ్పంచ్ అయ్యప్ప దేవాలయం కమిటీ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, సభ్యులు ఎంఎస్‌రెడ్డి, అయిలయ్య, కెకె రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, మాజీ ఎంపిటిసి ఒడ్నాల ప్రవల్లిక శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ మూల సరోజన పురుషోత్తంరెడ్డి, మాజీ సర ్పంచ్ జనగామ రత్నదీప నర్సి ంగరావు, నాయకలు భండారి వరప్రసాద్, కూర కోటేష్,



మూల పురుషోత్తం రెడ్డి, పార్వతి కిరణ్, విశ్వహిందూ పరిషత్తు అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌గుప్త, సభ్యులు మాడిశెటి ్ట సుదర్శన్, సురేం దర్, కనుకుంట్ల స్వామి, నాంపల్లి రమేష్, గ్రెపల్లి వెంకన్న, రేపాల ఉమాదేవి, రావికంటి స్వరూప తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని భక్తులు తిలకించే విధంగా శ్రీ లక్ష్మినారాయణ సా ్వమి దేవాలయం వద్ద విశ్వహిందూ పరిషత్తు సభ్యులు పెద్దస్క్రీన్ ఏర్పాటు చేసి అయోధ్యలో జరుగుతున్న వేడుకలను చూసేవిధంగా చేశారు. సోమవారం రాత్రి పట్టణంలోని ప్రతి ఇంటి ముందు దీపాలు వెలిగిచింది శ్రీరామున్ని పూజించారు.

# గద్దలపల్లి పిహెచ్‌సి లో సదరం క్యాంపు

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మండలం గద్దలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం సదరం క్యాంపు నిర్వహించారు. ఈ సదదరం క్యాంపులో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 243మంది పాల్గొని పరీక్షలు నిర్వహించుకున్నారు. ఈ సదరం క్యాంపులోఎక్కువమంది పక్షవాతం వచ్చిన వారు హాజరైయ్యారి డాక్టర్ మంద సృజన్ తెలిపారు. ఈ క్యాంపు తిరిగి 6నెలల తరువాత మళ్లీ నిర్వహించ బడుతుందని ఆయన తెలిపారు.

# పల్లెలన్నీ పండుగా వాతవరణం

## -ఆలయాల్లో ప్రత్యేకపూజలు-శోభయాత్రలు

## -భక్తులకు అన్నదాన కార్యక్రమాలు

కోనరావు పేట,ప్రభాతవార్త:

అయోధ్యలో శ్రీ బాలరాముడి ప్రాణ ప్రతిష్టాపన పురస్కరించుకోని మండలంలోని పల్లెలన్నీ జై శ్రీరాం నినాదంలో మార్మోగినాయి.సోమవారం మండలంలోని మామిడిపల్లి శ్రీ సీతారామాస్వామి ఆలయం, నాగారం శ్రీ కోదండరామస్వామి ఆలయంతో పాటు సుద్దాల,ధర్మారం, వట్టిమల్ల, కోనరావుపేట, నిజామాబాద్, కనగర్తి,పల్లిమక్త,మర్తన్‌పేట గ్రామాల్లో శ్రీరాముల చిత్ర పటాన్ని ఊరేగింపుగా పురవీధులు గుండా ఊరేగించారు. స్వామి వారికి మంగళహారులతో భక్తులు స్వాగతం పలికారు. అంతకుముందు గ్రామాల్లో అంజనేయ ఆలయాల్లో శ్రీ రాముల చిత్ర పటాన్ని ఏర్పాటు చేసి,ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాటి ఎదుట ఆయోధ్యలో శ్రీ



బాలరాముడి ప్రాణ ప్రతిష్టాపన టీవీల ద్వారా భక్తులు విక్షించేందుకు నిర్వహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయాల ప్రాంగణంలో భక్తజనానికి అన్నదాన కార్యక్రమంతో పాటు ఆయోధ్య నుంచి వచ్చి స్వామి వారి చిత్ర పటం,అక్షితలను అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి శ్రీకుమార్, సర్పంచ్ ఉపుల దేవలక్ష్మి,ఎంపీటీసీ కాశవేణి మమత, సింగిల్ విండో వైస్ చైర్మన్ మహేష్‌యాదవ్,నాయకులు కాశవేణి మహేష్ యాదవ్, కచ్చకాయల మహేష్, ఉప్పుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బిట్టుపల్లి గ్రామంలో బాల రాముని ప్రతిష్ట కార్యక్రమ వేడుకలు

మంథని రూరల్ - ప్రభాతవార్త



అయోధ్యలో శ్రీరాముని విగ్రహాప్రతిష్టాప వేడుకల్లో భాగంగా మంథని మండలం బిట్టుపల్లి గ్రామంలోని హనుమాన్ దేవాలయం ఆవరణలో శ్రీరామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు ఆధ్వర్యంలో గ్రామ కమిటి వారిచే బాల రాముని ప్రతిష్ట వేడుక కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామంలో శ్రీరామ జయరామ నామస్మరణతో భక్తులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిట్టుపల్లి గ్రామ కమటి మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన తహశీల్దార్

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలోని ముత్తారం, పోతారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను తహశీల్దార్ బి.రాజేశ్వరీ సోమవారం సందర్శించారు. కలెక్టర్ ఆదేశాలతో ముత్తారం, పోతారం ప్రభుత్వ హైస్కూల్‌లో 10వ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచేందుకు తహశీల్దార్ దత్తత తీసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలను సందర్శించిన తహశీల్దార్ బండి రాజేశ్వరీ 10వ తరగతి విద్యార్థులతో ఇంటరాక్షన్ అయ్యి, విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం హెడ్మాస్టర్ పద్మాదేవితో మాట్లాడారు. ఒక అమ్మాయి స్కూల్‌కు రావడం లేదతని హెడ్మాస్టర్ తహశీల్దార్‌కు తెలపగా, తహశీల్దార్ వెంటనే ఆ విద్యార్థినీ అనవేన అనుష ఇంటికి వెళ్లారు. తల్లి రాజేశ్వరీతో మాట్లాడి తదుపరి రేపటి నుంచి అమ్మాయిని స్కూల్‌కు పంపించాలని సూచించారు

# వైభవంగా శ్రీ సీతారామస్వామి గరుఢసేవా మహోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

శ్రీ సీతారామస్వామి గరుఢసేవా మహోత్స వం సోమవారం రాత్రి గంభీరావుపేట మండల కేంద్రంలో వైభవంగా జరిగింది. అయోధ్యలో శ్రీరామచంద్రమూర్తి ప్రతిష్ట మహోత్స వం పురస్కరించుకుని ప్రత్యేక పూజల అనంతరం ఆలయం నుండి భయల్దేరిన స్వామివారిని గురుఢసేవపై పురవీధుల గుండా ఊరేగించారు. గరుఢసేవా మహోత్స వం పురస్కరించుకుని టపాసులు పేల్చారు. మహిళలు భక్తిశ్రద్దలతో స్వామివారికి మంగళహారతులతో పాటు కట్నకానుకలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారి గరుఢసేవా మహోత్స వంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఆలయ కమిటీ దగ్గరుండి గరుఢసేవా ఏర్పాట్లను పర్యవేక్షించారు. .

# మద్దుట్లలో శ్రీరాములవారి పాదుకుల ప్రతిష్ట

మల్యాల, ప్రభాత వార్త:

అయోధ్య నుండి పాదయాత్ర ద్వారా సురేష్ ఆత్మరామ్ మహారాజ్ తీసుకోవాల్సి న శ్రీ రాములవారి పాదాలను మండలంలోని మద్దుట్లలో సుంచుల రామచంద్రంకు చెందిన 5 గుంటల స్థలంలో ప్రతిష్టించారు. ఈ కార్యక్రమంలో స్థలదాత రామచంద్రం విజయతోపాటు స్థానిక సర్పంచ్ కెల్లెటి మల్లమ్మ, మైకాల మహేష్, రమేష్, భూమయ్యతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.



# మల్యాల సిఐ గా బాధ్యతలు చేపట్టిన దామోదర్ రెడ్డి

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పి. దామోదర రెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. గత వారం రోజుల క్రితమే సిఐ కోటేశ్వర్ బదిలీ కాగా కరీంనగర్ సిసిఎస్‌లో విధులు నిర్వహిస్తున్న దామోదర్ రెడ్డిని మల్యాల సిఐ గా బదిలీ చేశారు. కాగా దామోదర్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మల్యాల ఎస్ఐ తీగల అశోక్, రెండవ ఎస్ఐ కుమారస్వామిలు సిఐ ని మర్యాదపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు.



# సెస్ బకాయిల వసూళ్లకు స్పెషల్ డ్రైవ్

కోనరావు పేట,ప్రభాతవార్త:



దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సెస్ బకాయిల వసూళ్లకు స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసినట్లు కోనరావుపేట సెస్ లైన్ ఇన్‌స్పెక్టర్ వైకుంఠం తెలిపారు. సోమవారం మండలంలోని కొలనూర్,మర్తన్‌పేట, ధర్మారం,మల్కాపేట గ్రామాల్లో సెస్ బకాయిల బిల్లులు వసూల్‌కు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెస్‌నకు కాపాడుకోవడం మన అందరి బాధ్యత అన్నారు. అందుకే సెస్ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, నాణ్యమైనా విద్యుత్‌ను సరఫరా చేస్తుందన్నారు. కానీ కొందరు కరెంట్ బిల్లులు కట్టకుండా సెస్‌కు సహకరించడం లేదన్నారు. అందుకే ప్రతి రోజు కొన్ని గ్రామాల్లో స్పెషల్ డ్రైవ్‌ల ఏర్పాటు చేసి, మొండి బకాయిలను వసూల్ చేస్తున్నామన్నారు. సెస్ అధికారులకు వినియోగదారులు సహకరించినప్పుడే, నాణ్యమైన కరెంట్ సరఫరాతో పాటు మెరుగైనా సేవలందించగలమన్నారు. బకాయిలు ఉన్న వినియోగదారులు ఈ డ్రైవ్‌లో సహకరించి, బిల్లులు చెల్లించాలని కోరారు. లేని పక్షంలో కరెంట్ కనెక్షన్ కట్ చేయడం జరుగుతందనీ వైకుంఠం తెలిపారు. ఆయన వెంట ఆయా గ్రామాల హెల్పర్‌లు ఉన్నారు.

# దేశానికి దక్సూచి రాహుల్ గాంధీ



నూతన్‌కల్,22జనవరి,ప్రభాతవార్త:

అస్సాంలోని సోనిక్‌పూర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రను బిజెపి నాయకులు అడ్డుకోవడం హేయమైన చర్య అని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ గత నవంబర్‌లో 3వేల కిలోమీటర్లు యాత్రను నిర్వహించి కర్ణాటక తెలుగు రాష్ట్రాలలో కాంగ్రెస్‌పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన ఘనత రాహుల్ గాంధీకి దక్కిందన్నారు. దేశానికి దిక్సూచిగా మారుతున్న రాహుల్ గాంధీని చూసి బిజెపి నాయకులు భయపడే ఇలాంటి కార్యక్రమాలు అడ్డుకుంటున్నారని , దేశ శ్రేయస్సు కోసం పాటుపడే నాయకుడిని ఎవరూ ఆపలేరని అన్నారు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడితే ప్రజలు తప్పక బుద్ధి చెబుతారని హెచ్చరించారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ నాయకుడైన కెటిఆర్ కాంగ్రెస్ బిజెపి ఒక్కటేనని మాట్లాడటం సరికాదని ,తన సోదరి లిక్కర్ స్కాం విషయంలో ఎవరితో బేరసారాలు ఆడారో చెప్పాలన్నారు. అసత్య,నియంతృత్వ ప్రభుత్వానికిప్రజలు తగిన బుద్ధి చెప్పారని, మాట్లాడే హక్కు , అవకాశం వారికి లేదన్నారు. రాష్ట్రంలో ,దేశంలో డైనమిక్ మంత్రులు ఉన్నారని, ఇక ఎవరి ఆటలు సాగబోవన్నారు. 130 సంవత్సరాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు ఎన్నికల్లో విజయకేంతనం ఎగురవేస్తుందని పేర్కొన్నారు.

# ప్రజలు ఆధ్యాత్మిక భావన కలిగి ఉండాలి



నూతన్‌కల్,22జనవరి,ప్రభాతవార్త:

ప్రజలు ఆధ్యాత్మిక భావన కలిగి ఉండాలని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ ,ప్రభుత్వ విప్,డోర్నకల్ నియోజకవర్గ శాసన సభ్యులు రామచంద్రనాయక్‌లు అన్నారు.సోమవారం మండల పరిధిలోని బికుమల్ల గ్రామంలోని రామాలయంలో అయోధ్య బాలరాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకుని గ్రామంలో నిర్వహించే సహస్రార్చన కార్యక్రమానికి వారు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఆధ్యాత్మిక భావనను పెంపొందించుకోవాలని, మనసుకు ప్రశాంతత లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, రాష్ట్ర నాయకులు జెన్నారెడ్డి వివేక్‌రెడ్డి, రామ సహాయం అనుపమ్ రెడ్డి, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్లెం కృష్ణారెడ్డి, స్థానిక సర్పంచ్ బొల్లెపల్లి అశోక్, గుర్రం సత్యనారాయణ, తీగల కరుణ గిరిధర్‌రెడ్డి,నూతనకల్ ఎంపిటిసి పన్నాల రమా మల్లారెడ్డి,యాస ఎల్లారెడ్డి, జనతారెడ్డి, నరేష్,సుదాకర్,మస్కాపురం వెంకన్న ,తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

# రామాలయాల్లో ప్రత్యేక పూజలు

పెన్‌పహాడ్,22జనవరి,ప్రభాతవార్త:



అయోధ్యలో నూతనంగా నిర్మించిన రామమందిర పున:ప్రారంభం బాలరాముడి ప్రాణ ప్రతిష్ట సందర్భంగా సోమవారం మండలంలోని అన్ని గ్రామాలలోని రామాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక ఎస్సీ కాలనీలో రామాలయంలో పూజలు నిర్వహించారు. లింగాల గ్రామంలోని కనకదుర్గ ఆలయం వద్ద గ్రామంలో భక్తులకు,ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వగ్గు రఘు, వైస్ చైర్మన్ వగ్గు రాజు, లింగాల శివాలయం కమిటి అధ్యక్షులు దాచేపల్లి సుధాకర్,సర్పంచ్ మామిడి వెంకన్న, సభ్యులు వగ్గు వీరయ్య, చినపంగి నాగరాజు, వగ్గు ఎల్లయ్య, వగ్గు రమేష్, చినపంగి ఉపేందర్, వగ్గు అజయ్, వగ్గు శోభన్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీరాముని ప్రతిష్టి ఉత్సవాలు

ఆలేరు, ప్రభాతవార్త:



అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా సోమవారం ఆలేరు మండల పరిధిల్లోని గ్రామాల్లో శ్రీరాముడి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎస్ఈడీ సిన్ని అయోధ్య నుండి బలరాముడి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాన్ని ప్రజలు ప్రత్యక్ష ప్రసారాన్ని విక్షించారు. ఆలయాల్లో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గ్రామాల్లో ప్రతి ఇంటిలో దీపాలు వెలిగించారు.

# యువజన సంఘ భవనం కూల్చివేతపై మాజీ ఎమ్మెల్యే సునీత ఆగ్రహం

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలోని యువజన సంఘం భవనం కూల్చి వేతపై మాజీ ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధుల మాటలు పట్టుకుని అధికారులు తప్పు చేయడం దారుణం అన్నారు. విచక్షణ కోల్పోయిన అధికారులు, మీరు ఆధీనంలోకి తీసుకుని అధికార కార్యకలాపాలు వినియోగించే అవకాశం ఉంది అన్నారు. శాంతియుతంగా ఉన్న ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అరాచకాలు సృష్టిస్తుందని విమర్శించారు. ప్రతి గ్రామాలలో ప్రభుత్వ భూముల్లో స్మశాన వాటి, డంపింగ్ యార్డ్‌లను కూల్చేస్తారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ అంటే అధికార పార్టీకి భయానికి లోనవుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అంటే అధికార పార్టీ భయానికి లోనవుతున్నారని, కాంగ్రెస్ పాపాలకు ఒడిగడుతుందని పేర్కొన్నారు.



# జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా రాములు గౌడ్

నూతన్‌కల్,22జనవరి,ప్రభాతవార్త:



సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా మండల పిరధిలోని పెద్ద నెమిల గ్రామానికి చెందిన రేసు రాములు గౌడ్‌ను నియమించినట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ తెలిపారు. సోమవారం ఆయన నియామక ప్రతాన్ని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అందజేశారు. తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే,జిల్లా పార్టీ కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్,రాష్ట్ర నాయకులు జన్నారెడ్డి, వివేక్‌రెడ్డి, యాస జనతారెడ్డి,ఎల్లారెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు నాగం సుదాకర్‌రెడ్డి, కాసోజు మదనాచారి, తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

ఆలేరు ప్రభాతవార్త:



ఆలేరు మున్సిపల్ కేంద్రానికి చెందిన సముద్రాల నరసింహులు, గంధ మల్ల కిష్టయ్య, మంగ నరసింహులు కూతురు, ఆలేటి అరుణ ఇటీవల మృతి చెందడంతో ఈ విషయాన్ని తెలుసుకొని సోమవారం రోజున ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి వారి కుటుంబాలను పరామర్శించి వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారితో పాటు గుట్ట మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, గంగుల శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్, జిల్లా నాయకులు గడ్డమీద రవీందర్ గౌడ్, కొలుపుల హరినాద్, ఆడెపు బాలస్వామి, మురిగాడి వెంకటేష్, గ్యదపకపాక నాగరాజు, రచ్చ రామ నరసయ్య, సర్పంచ్ కోటగిరి పండరి, వడ్ల శోభన్ బాబు, కౌన్సిలర్ బేతి రాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశికంటి శ్రీనివాస్, పత్తి వెంకటేష్, వార్డు అధ్యక్షులు ఆలేటి బాలకిషన్, కటకం మల్లేష్, దయ్యాల సంపత్, చిట్టిమిళ్ళ వెంకటేష్, గణేష్, ఎండి.ఫయాజ్, మల్లు కటకం బాలరాజ్, భాషాని, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మత రాజకీయాలను తిప్పి కొట్టండి

పెన్‌పహాడ్,22జనవరి,ప్రభాతవార్త:



బిజెపి మత రాజకీయాలను తిప్పి కొట్టి భారత లౌకిక ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని భక్తాళ్లపురం గ్రామంలో నిర్వహించిన సిపిఎం మండల శాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిదంగా దేశాన్ని మత ప్రాతిపదికన బిజెపి ప్రభుత్వం చీల్చే ప్రయత్నం చేయడం బాధాకరం అన్నారు. రామమందిరం ప్రారంభాన్ని స్వయానా దేశ ప్రధానిక నరేంద్రమోడి చేతులమీదుగా ప్రారంభం చేయడం దేశ లౌకిక ప్రజాస్వామ్య విలువలను మంటగలపడమే తప్ప మరోటి కాదన్నారు. మోడీ మత రాజకాయలను రానున్న కాలంలో ప్రజావాదులు ఖండించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం సీనియర్ నాయకులు గోపాల్ దాస్ ,శ్రీరాములు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి నెమ్మాది వీరయ్య, మండల కమిటి సభ్యులు నెమ్మాది అడివయ్య,ఇరుగు రమేష్, సైదులు, కిరణ్, రామకృష్ణ, నవీన్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కరువైన త్రాగునీరు

పెన్‌పహాడ్,22జనవరి,ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స నిమిత్తం వస్తున్న రోగులకు త్రాగడానికి మంచినీరు కరువయ్యాయి. ప్రతి రోజు వైద్య పరీక్షల నిమిత్తం మండలంలోని వివిద గ్రామా నుండి రోజుకు 60నుండి 70మంది అవుట్ పేషంట్లు వస్తుండగా, డాక్టర్లు , సిబ్బంది వైద్య సేలు అందిస్తున్నప్పటికీ ఆసుపత్రికి వచ్చే రోగులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో స్థానిక అధికారులు,వైద్య సిబ్బంది విఫలం అయ్యారు.ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలకు విచ్చేసే ఉన్నతాధికారులు కూడా గమనించకపోవడం గమనార్హం.గత కొన్ని నెలల క్రితం వాటర్ ఫిల్టర్ మరమ్మత్తులకు గురికావడంతో దాన్ని పట్టించుకునే నాధుడే కరువయ్యాడు.దీంతో త్రాగడానికి మంచినీరు లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా రోగులకు మంచినీటి సౌకర్యం కల్పించాలని ఆసుపత్రికి విచ్చేస్తున్న రోగులు కోరుతున్నారు.

# శ్రీరామ నామస్మరణతో మార్మోగిన రామాలయాలు

## రామాలయాల్లో ఘనంగా అయోధ్య బాలరామ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలు

మఠంపల్లి జనవరి 22 ప్రభాతవార్త

అయోధ్యలో బాలరాముని ప్రాణప్రతిష్ట సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలలోని రామాలయాలు శ్రీరామనామస్మరణతో మార్మోగాయి. మండలకేంద్రంలోనిరామాలయంలో ఉదయం 7గం.లకు ప్రత్యేక పూజాకార్య క్రమాలు, విశేష అర్చనలు అర చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. అనంతరం గ్రామంలో సా ్వమివారి గ్రామోత్సవ కార్య క్రమం కన్నుల పండువగా జరిగింది. వీధులన్నీ భక్తజనంతో నిండిపోయాయి. జై శ్రీరామ్ నినాదాలతో మార్మోగాయి. కోలాట భజనలు, వివిధ భక్తి విభావరి కార్య క్రమాలతో గ్రామోత్సవ కార్య క్రమం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఆలయప్రాంగణంలో ప్రతిష్ట కార్యక్రమాన్ని వీక్షించేందుకు భారీ ఎల్ఈడి స్రీ న్‌ను ఏర్పాటు చేశారు. అనంతరం 4వేల మంది భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని దాతలవితరణతో నిర్వహించారు. సాయంత్రం గ్రామంలో ప్రతి ఇంటి లో దీపారాధన కార్యక్రమాలు నిర్వహించి బాణసంచా పేల్చారు. ఈ కార్యక్రమాలలో వందలాది మంది మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## ఎల్ట్రకిసిటీ యూనియన్ డైరీని ఆవిష్కరించిన ప్రభుత్వ విఫ్ ఐలయ్య

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా యూనియన్ డైరీని సోమవారం ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్యకి బహుకరించారు. ఈ కార్యక్రమం యాదాద్రి జిల్లా అధ్యక్షులు పి.యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు యాదగిరి మాట్లాడుతూ.. ఏ పార్టీకి సంబంధం లేకుండా కేవలం కార్మికుల కోసం పనిచేసే యూనియన్ 1104 యూనియన్ అని తెలియజేస్తూ విద్యుత్ సమస్యలను పరిష్కరించడంలో యాజమాన్యానికి సహకరిస్తూ హక్కులకై పోరాటం చేసే ఏకైక యూనియన్ 1104 యూనియన్ అని తెలియజేశారు. గత రెండు సంవత్సరాల నుండి విద్యుత్ సంస్థలో ప్రమోషన్లు లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్న విషయాన్ని తెలియజేశారు. విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు 1999 నుండి పెన్షన్ లేకుండా ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. కార్మికుల



సమస్యలు పరిష్కరించడంలో తన వంతు సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రైతులకు పరిశ్రమలకు గృహాలకు అవసరమగు విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా సిబ్బంది విధులు నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశం, డివిజన్ అధ్యక్షులు మీర్జా షకీల్ బేగ్, డివిజన్ కార్యదర్శి టీ.రమేష్ రెడ్డి, కార్య నిర్వహక అధ్యక్షులు పి.సత్యనారాయణ, అదనపు కార్యదర్శి రుణగంటి బాబు గౌడ్, కోశాధికారి శ్రీనివాస్, ఆంజనేయులు, రామిరెడ్డి, సత్తయ్య, యాదగిరి, కొండం శ్రీనివాస్, విజయ్ కుమార్, బావ సింగ్, నాగరాజు, అనిల్ కుమార్, కృష్ణ, శ్రీనివాస్, వెంకటేష్ పాల్గొన్నారు.

## జై శ్రీరాం నామస్మరణతో మార్మోగిన రామాలయాలు

వలిగొండ ప్రభాతవార్త:

ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రజానికం ఎంతో ఆసక్తితో ఎదురుచూస్తున్న శతబ్దాల నాటి కల సోమవారం అయోధ్యలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన రామమందిరం ప్రారంభోత్సవం, బాల రాముడి ప్రతిష్టాపన సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలోని సీతారామచంద్ర స్వామి దేవాయాలలో హిందు, మస్లింలు కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రామలయాలకు భక్తులు పొటెత్తి రామ నామ స్మరణతో మార్మోగాయి. జై శ్రీరాం అంటూ భక్తులు గ్రామాలలోని పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ముఖ్యులు మాట్లాడుతూ.. రామమందిరం అయోధ్యలో నిర్మించి శ్రీరాముని ప్రతిష్టించడం యావత్ హిందూ సమాజం గర్వించ దగ్గ విషయం అని అన్నారు. అయోధ్య రాముని ప్రతిష్టలో ముస్లింలు పాల్గొనడంతో



భారతదేశంలో హిందూ, ముస్లింలు బాయి బాయి అన్న నినాదానికి నాంది పలికినట్లయిందని, రాముడు అందరి దేవుడని అన్నారు. వలిగొండ పట్టణంలోని రామాలయంలో జరిగిన వేడుకల్లో దేవాలయ చైర్మన్ కుంభం విద్యాసాగర్ రెడ్డి, ఎంపీపీ నూతి రమేష్ రాజు, సర్పంచ్ బోళ్ల లలిత శ్రీనివాస్, ఎంపీటీసీలు, దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తుర్కపల్లి మండలంలో అయోధ్య శ్రీరామ విగ్రహ ప్రతిష్ట వేడుకలు

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు వాసాలమర్రి దత్తాయిపల్లి మాదాపూర్ వేల్పుపల్లి రుస్తాపూర్ గ్రామాల్లో అయోధ్య శ్రీరామ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో భాగంగా సీతారామచంద్రస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సీతారామచంద్రస్వామి దేవాలయాల్లో స్వామివారికి అభిషేకాలు నిర్వహించి, అనంతరం గ్రామ సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం శ్రీరామ జయ రామ జయ జయ రామ అనే విజయ తారక మంత్రాన్ని 108 సార్లు జపించి తదుపరి 11 సార్లు హనుమాన్ చాలీసా మంత్రాన్ని పట్టణం చేశారు. అనంతరం స్వామివారి ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని దేవాలయంలో టీవీ ద్వారా వీక్షించారు. గ్రామాల్లో స్వామివారిని పల్లకి సేవ ద్వారా గ్రామాల్లో భజన కార్యక్రమంతో ఊరేగించారు. అనంతరం దేవాలయల్లో



హోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, తుర్కపల్లి మండల కేంద్రంలోని కళాసికం జగదీష్, డొంకెన రాజు గౌడ్, ఇమ్మడి సంతోష్, బోయిని క్రాంతి కుమార్, పడాల శ్రీనివాస్, సోమోల వెంకటేష్, ఆకుల వెంకటేష్, డొంకెని రాజు గౌడ్, కాసం సురేష్ రెడ్డి, ఎడపల్లి అనిల్, బోయిని కిరణ్, కూరేళ్ల బాలకృష్ణ, కందుకూరి అమర్నాథ్, బాలరాజ్, కందుకూరి వేణు, ఏలగల భాను, కట్కూరి గణేష్, కూరెళ్ళ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## రామభక్తిని చాటుకున్న కృష్ణవేణి టాలెంట్ స్కూల్ పోచంపల్లి విద్యార్థులు

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:

పురపాలక కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ పోచంపల్లి విద్యార్థులు జై శ్రీరామ్ పదం ఆకారంలో కూర్చొని అయోధ్యలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా తమ భక్తి భావాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భంగా అయోధ్యలోని శ్రీరాముని ఆలయ నమూనని తయారు చేసి జై శ్రీరామ్ అను నినాదాలతో పట్టణంలో శ్రీ మర్కండేశ్వర స్వామి దేవాలయం వరకు చేరుకొని దేవాలయంలో ఆలయ నమూనని దేవస్థాన కమిటికి అందజేశారు. తదనంతరం పట్టణ పురవీధుల గుండా జై శ్రీరామ్, జై శ్రీరామ్, అని కొలుస్తూ హోరేత్తించారు. ఈ సందర్భంగి శ్రీ సీతారామలక్ష్యణ వేషధారణలతో అలరించారు. ఇట్టి భగవత్ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వంగూరి పాండు, ప్రిన్సిపాల్ విశ్వనాథం, స్వాతి, భాను, పాషా, నవీన్, సంధ్యారాణి, లలిత, రమ్యా, లత, ప్రియాంక, స్వాతి, సరిత, గీతాంజలి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






## షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం

త్రిపురారం,22జనవరి,ప్రభాతవార్త:

ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం అయిన ఘటన సోమవారం మండంలోని బెజ్జికల్ గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కందుకూరు పాపయ్య ఇంట్లోనుండి ఉదయం మండలు వ్యాపించడంతో గమనించిన చుట్టుపక్కలవారు,గ్రామస్తులు మంటలను ఆర్పివేశారు. కుంటుంబసభ్యులు ఇంట్లో ఎవరూ లేని సమయంలో జరిగిన ఘటనలో ఇల్లు, గృహోపకరణాలు,తదితర వస్తువులు పూర్తిగా దగ్ధం అయినట్లు తెలిపారు. మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గుండెబోయిన సైదులు యాదవ్ ఘటనాస్థలాన్ని పరిశీలించి , పంచనామా నిర్వహించారు. సుమారు 80వేల ఆస్తినష్టం జరిగినట్లు ప్రాథమికంగా అంచనా వేశారు. నిరుపేద దళిత కుటుంబానికి చెందిన బాధితుడిని ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

## పంటలను పరిశీలించిన ఏఓ సుజాత ఏరువాక శ్రాసవేత్తలు

మోటకొండూర్ ప్రభాతవార్త:



యాసంగి కూరగాయల సాగులో శంకు తెగులు, పల్లాకు తెగులు సోకి కూరగాయల పంట నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని, రైతులు సకాలం స్పందించి సస్యరక్షణ చర్యలు పాటించి అధిక దిగుబడులు పొందాలని మండల వ్యవసాయ అధికారిని సుజాత తెలిపారు. ఆమె సోమవారం మండల పరిధిలోని కాటపల్లి గ్రామంలో వరి పంటలను, బెండ తోటలను ఉద్యాన వన, ఎరువాక శాస్త్రవేత్తలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వరిలో కాండం తోలుచు పురుగు నివారణకు ఎకరాకు 60 మిల్లీ లీటర్ల క్లోరాన్ ట్రనిల్ ప్రోల్ లేదా 400 గ్రాముల కార్టాన్ హైడ్రో క్లోరైడ్ ద్రావణం పిచ్కార్ చేయాలని తెలిపారు. మిరపలో కాయకుల్లు తెగులు నివారణకు ఎకరాకు 600 గ్రాముల కాపర్ ఆక్సీ క్లోరైడ్‌ను పిచ్కారి చేయాలని, బెండ సాగులో ఎకరాకు 300 గ్రాముల ఎసిపేట్ ద్రావణం పిచ్కారి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాట్ సెంటర్ శాస్త్రవేత్త డాక్టర్ బి.అనిల్‌కుమార్, హెచ్ఓ నసీమ, ఏఈఓ రమేష్, రైతులు వెంకటేష్, రవి, నగేష్, విష్ణు, మల్లారెడ్డి, మోహన్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్ట్‌కి ఎంపిక

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:

భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో మోడల్ స్కూల్ విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర గణిత ఫోరం ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన డబ్బికార్ కిషన్ రాజ్ మొదటి స్థానాన్ని, అప్పిడి హర్షవర్ధన్ రెడ్డి రెండవ స్థానాన్ని కైవసం చేసుకుని రాష్ట్రస్థాయికి ఎంపిక అయ్యారు. మొదటి బహుమతి రూ.1500, రెండవ బహుమతి రూ.1000 గెలుచుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నరేష్ కుమార్ రెడ్డి, మ్యాథమెటిక్స్ ఉపాధ్యాయురాలు సువర్ణ, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.



# అంబరాన్నంటిన అయోధ్య రామ్‌లల్లా విగ్రహ ప్రాణప్రతిష్ట మహోత్సవం

## - జై శ్రీరామ్ నినాదాలతో మార్మోగిన ఆలయప్రాంగణం
## - ప్రత్యక్ష ప్రసారాన్ని తిలకించి రామనామంతో మైమరిచిన భక్తులు





నేరేడుచర్లటౌన్ జనవరి 22 ప్రభాతవార్త

అయోధ్యలో నిర్మించిన రామమందిరంలో శ్రీబాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ట సందర్భంగా నేరేడుచర్లలో నూతనంగా నిరి ్మస్తున్న శ్రీకోదండ రామాలయం ఆవరణలో మహోత్సవాలు అంబరాన్నంటాయి. ఈ మహోత్సవాలను స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ నీలిగొండ వెంకటేశ్వర్లు ధ్వజారోహణ చేయగా ఎస్ఐ పి.పరమేష్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఖమ్మంకు చెందిన సుందరకాండ శ్రీనివాస్ హనుమాన్ చాలీసా పారాయణం చేయగా భక్తులు భక్తిపారవశ్యంలో పరవశించి పోయారు. ఆలయ కమిటీ ఏర్పాటుచేసిన ఎల్ఈడి స్క్రీన్ ద్వారా అయోధ్య రామాలయంలో బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్టను తిలకించి భక్తి శ్రద్ధలతో ముక్తకంఠంతో జై శ్రీరామ్ నినాదాలు చేయడంతో ఆలయ పరిసరప్రాంతం మొత్తం మార్మోగింది. భక్తులు ప్రత్యక్షంగా అయోధ్యలో ఉండి బాలరాముడిని దర్శించుకున్నంత భక్తి తో పరవశించి భక్తి పాటలతో జై శ్రీరామ్ నినాదాలతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. అనంతరం ఆలయ కమిటి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార ్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, నిరా ్వహకులు, అయోధ్య తీర్థక్షేత్ర సభ్యులు, హిందు పరిరక్షణ సమితి సభ్యులు కొణతం సత్యనారాయణరెడ్డి, మెట్టు వేణుగోపాల్‌రెడ్డి, చల్లా శ్రీలతారెడ్డి, ఎడవెల్లి వెంకటరెడ్డి, చింతకుంట్ల శ్రీనివాస్, పాల్వాయి రమేష్, గొల్ల సుధాకర్, మురారిశెట్టి రమేష్, జెట్టి వెంకన్న, ఉప్పల కృపాకర్ రాగిరెడ్డి గోపాల్‌రెడ్డి, నిమ్మగడ్డ సుబ్బారావు, పిన్నెల్లి జనార్ధన్‌రెడ్డి, మల్ల వెంకటరమణారెడ్డి, వినాయకరావు, గుండా సత్యనారాయణ, పోలా విశ్వనాథం, జగన్, సురేష్, కొణతం సీతారాంరెడ్డి, పొనుగోటి జంగారావు, ఎంబిప సీతారాంరెడ్డి, కాలం సైదులు, రమణ, రాంబాబు, కట్ట గణేష్, శంకర్‌రెడ్డి, మానుకొండ మాధవరెడ్డి, మాశెట్టి మోహన్, రాచకొండ శ్రీనివాసరావు, రాచకొండ విజయలక్ష్మి, యర్రంశెట్టి సత్యనారాయణ, కుంకు చిన్నయ్య, కొత్త లక్ష్మణ్, వీరవల్లి శ్రీలత, కందిబండ వాసంతి, కొణతం వెంకటరెడ్డి, కట్ట జారి ్జ రెడ్డి, గోళ శ్రీనివాస్, నీలా శ్రీనివాస్, యాదా అనిల్, మర్రు శ్రీనివాస్‌రావు, ఊట్కూరి నటరాజ్, పాలా ్వయి గోపాలకృష్ణ,వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అన్ని గ్రామాలలో అడుగడుగునా మార్మోగిన శ్రీరామనామం

మేళ్లచెరువు జనవరి 22 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువులో, అన్ని గ్రామాలలో, అన్ని దేవాలయాలలో సోమవారం అడుగడుగునా శ్రీరామనామం మార్మోగింది. వెంకటరామాపురం, ఎర్రగటు ్టతండ, వేపలమాదారం, వెల్లటూరు, కందిబండ, నల్లబండగూడెం, మంగలికుంటతండా, హేమ్లాతండా, కప్పలకుంటతండా, రామాంజనేయతండా, యతిరాజపురం తండా, రేవూరు, రామాపురం గ్రామాలలో మేళతాళములతో, భజనకోలాటములతో, దైవనామస్మరణలతో శోభాయాత్రలు, ఊరేగింపులు, అన్నప్రసాద వితరణ లు, ప్రత్యేక అభిషేకాలు, సీతారామ, హనుమ సహస్రనామఅర్చనలు, హనుమాచాలీసా పారాయణములు ఉత్సాహభరితంగా, కన్నులపండువగా జరిగాయి. ప్రతి ఇంటికి జై శ్రీరామ్ జెండాలు కట్టుకొని మామిడి ఆకులతో, వివిధ పూలతో అలంకరించి దీపారాధనలు, దైవనామస్మరణలతో ప్రతి కుటుంబం భక్తి శ్రద్ధలతో జై శ్రీరామ్ ఉత్సవాలను, వేడుకలను, విశేష అర్చనలు, అభిషేకాలు జరుపుకున్నారు. ఈ కార్య క్రమాలలో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, నక్క కొండారెడ్డి, శెట్టి రాజకుమార్, కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, సురేంద్రశర్మ, శేఖరశర్మ, భరణిశర్మ, సాధుసుధాకరశర్మతోపాటు ఆలయాల కమిటీల చైర్మన్లు, ధర్మకర్తలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు

# 26న కార్మిక సంఘాల ధర్నా, ర్యాలీని జయప్రదం చేయండి

## - ఐక్య కిసాన్‌మోర్చా నాయకులు

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 22 ప్రభాతవార్త




కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలపై నిరసనగా ఈనెల 26న హుజూర్‌నగర్ నియోజకవర్గకేంద్రంలో ట్రాక్టర్లు, వాహనాలపై ర్యాలీతోపాటు నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఐక్య కిసాన్ మోర్చా నాయకులు కంభాల శ్రీనివాస్, పల్లె వెంకటరెడ్డి, కాకి అజయ్ లు అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ పట్టణంలోని సిపిఐ పార్టీ అనుమాల లింగయ్యభవనంలో నియోజకవర్గ సంయుక్త ఐక్య కిసాన్‌మోర్చా సమావేశం కొప్పోజు సూర్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటి దేశవ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా రైతు ఉద్యమ సమయంలో ప్రధానమంత్రి మోడీ లిఖితపూర్వకంగా రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. న్యాయమైన హక్కుల కోసం పోరాడిన రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని కోరారు. రైతు పండించిన పంటలకు మద్దతు ధరల గ్యారంటీ చట్టం అమలు చేయా లని, రుణవిముక్తి చట్టం చేయాలని, పంటల బీమా పథకాన్ని సవరించి అమలు చేయాలని కోరారు. దేశానికి సా ్వతంత్ర ్యం రాక ముందు నుండి నేటి వరకు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను 4 కోడ్‌లుగా మార్చి అమలు చేయడానికి కేంద్రం పూనుకుంటుందన్నారు. ఈ చట్టాలకు వ్యతిరేకంగా జనవరి 26న నిర్వహించే నిరసన కార్య క్రమానికి రైతు, కార్మిక సంఘాలు ఐక ్యంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అఖిలపక్ష రైతు కార్మిక సంఘాల నాయకులు దుగ్గి బ్రహ్మం, జక్కుల రమేష్, మేకల కనకారావు, ఇందిరాల వెంకటేశ్వర్లు, శ్రీలం శ్రీనివాస్, నూకల చంద్రం, నాగయ్య, వట్టెపు సైదులు, పోసనబోయిన హుస్సేన్, జక్కుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.




# నిల్వ ఉన్న ఆహార పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు

హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 22 ప్రభాతవార్త



హోటల్ యాజమాన్యాలు నిల్వ ఉన్న ఆహార పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయని హుజూర్‌నగర్ మున్సిపల్ ఇంఛార్జ్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్ అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ మున్సిపాలిటీపరిధిలోగల హోటల్స్, రెస్టారెంట్ ్లలను ఆయన తనిఖీ చేసి ఆహారపదార్థాల నాణ్యతను పరిశీలించారు. ఈ తనిఖీ లలో నిల్వ ఉన్న ఆహార పదార్థాలు, చెడిపోయిన కోడిగుడ్లు, అపరిశుభ్రమైన వాతావరణం ఉన్న పలు హోటల్స్, రెస్టారెంట్ ్లలకు రూ.16వేలు జరిమానా విధిం చడం జరిగిందన్నారు. ఆహారపదార్థాలు కలుషితం కాకుండా చూడాలని, శుభ్రత పాటించాలని ఈ సందర్భంగా హోటల్ యాజమాన్యాలకు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ రాజశేఖర్, జవాన్ శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, పద్మ, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# భవిత కేంద్రాలసేవలు అభినందనీయం

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 22 ప్రభాతవార్త





దివ్యాంగుల చిన్నారుల కొరకు భవిత కేంద్రాలు చేస్తున్న సేవలు అభినందనీయమని వాటిని వారు ఉపయోగించుకోవాలని నోడల్ అధికారి బీరెల్లి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ పట్టణంలోని భవిత దివ్యాంగుల కేంద్రానికి సంబంధించిన నూతన సంవత ్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిత దివ్యాంగుల కేంద్రం అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహాయ సహకారాలు అందించి చినా ్నరుల అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు. అనంతరం భవిత దివ్యాంగులకేంద్రం నిర్వాహకులు పెండెం శ్రీనివాస్ కుమార్తె మనుశ్రీ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి చిన్నారు లకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌పి క్యాంప్ ప్రధానోపాధ్యాయురాలు పుతిలీబేగం, ఫిజియోథెరపీ డాక్టర్ మీరా, ఉపాధ్యాయులు, చిన్నారులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీరామశోభాయాత్ర

హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 22 ప్రభాతవార్త

అయోధ ్య రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా హుజూర్‌నగర్ పట్టణంలో సోమవారం శ్రీరామశోభాయాత్ర అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హుజూర్‌నగర్ పట్టణంలోని కూరగాయల మారె ్కట్ నుండి కొత్త బస్టాండ్ మీదుగా ఆంజనేయసా ్వమి గుడివరకు, తిరిగి అక ్కడి నుండి రామాలయ ం గుడివరకు మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జై శ్రీరామ్ అంటూ కాషాయ జెండాలతో నినాదాలు చేసుకుంటూ అయోధ్య శోభాయాత్ర అనిపించే లా భక్తిశ్రద్ధలతో ఉత్సాహంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం లింగగిరిరోడ్డులోని కూరగాయల మార్కెట్‌వద్ద శ్రీరాముడి పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను భక్తులకు, స్థానికులకు పంపిణీ చేశారు. అదేవిధంగా పట్టణంలోని స్టేట్‌బ్యాంక్ వీధిలో శ్రీరామ శోభాయాత్ర స్థానికులు నిర్వహించారు. అ లాగే ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటుచేసి అయోధ్య శ్రీరామ ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని భక్తులకు వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ వెంకటనారా యణ, నామని కుమారస్వామి, నామని చంద్రశేఖర్, ధేనుమకొండ రామరాజు, కొండా బాలకృష్ణ, కొండా హరీష్, రాంబాబు, వనంరమేష్, వనం సురేష్, సునిత, శ్రీదేవి, శశికళ, భార్గవ్, శోభ, సా ్వతి తదితరులు పాల్గొన్నారు.



# బేటి బచావో బేటి పడావో అవగాహన కార్యక్రమం

**శాలిగౌరారం 22 (ప్రభాతవార్త**

శాలిగౌరారం మండలం ఉట్కూరు గ్రామంలో బేటి బచావో బేటి పడావో అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జ్యోతి మాట్లాడుతూ ఆడపిల్లను రక్షించాలని, ఆడపిల్లలకు చదువు ఉన్నతస్థాయికి చేరవేయాని నినాదంతో బేటి బచావో బేటి పడావో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని భారతదేశంలోని బాలికల సంక్షేమం కోసం వారి చదువుల కోసం భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన పథకమే బేటి బచావో బేటి పడావో అని అన్నారు. మహిళలను కాపాడుకోవాలని భ్రూణ హత్యలను నివారించాలని ప్రతి మహిళను ఉన్నత చదువులు చదివించే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ఆడపిల్ల అమ్మకాలను కొనుగోలును వ్యతిరేకించి ఆడపిల్లలను కాపాడుకోవాల్సిన బాధ్యతను ప్రతి ఒక్కరు తీసుకోవాలని సూచించారు. సమాజంలో మార్పు కోసం పురుషులతో పాటు మహిళలు కూడా ఎంతో దోహదం చేస్తారని అలాంటి మహిళలను చిన్నతనం నుంచి ఎదగనీయాలని ఆడపిల్లలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉదన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు వేముల అంజమ్మ, యారాల సునిత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయులు మహేశ్వర్, యాదగిరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# గురుకుల విద్యార్థినీ మృతి

**కొండమల్లేపల్లి 22 (ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో తొమ్మిదవ తరగతి విద్యార్థినీ అనుమానస్పదంలో మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. ఎస్ఐ వీరబాబు తెలిపిన వివరాల ప్రకారం పిఏ పల్లి మండలంలోని అంగడిపేటకు చెందిన దాసరి ఆంజనేయులు-అండాలు దంపతులకు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఆంజనేయులు అంగడిపేటలో ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఆంజనేయులు రెండవ కుమార్తె దాసరి భార్గవి(14) కొండమల్లేపల్లి పట్టణంలోని సాంఘిక సంక్షేమ ఎస్సీ గురుకుల పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతుంది. సంక్రాంతి సెలవులకు ఇంటికి వెళ్లి ఆదివారం మధ్యాహ్నం పాఠశాలకు వచ్చింది. ఈ క్రమంలో సోమవారం ఉదయం ప్రేర్ చేస్తుండగా ఒక్కసారిగా కింద పడిపోయింది. దీంతో పాఠశాలలోని ఉపాధ్యాయులు దేవరకొండలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే విద్యార్థినీ మృతి చెందిందని వైద్యులు నిర్ధారించారు. ఈ విషయం తెలుసుకున్న మృతురాలి తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు దేవరకొండలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలివచ్చి విద్యార్థినీ తల్లిదండ్రులు మాట్లాడుతూ తన కూతురు భార్గవికి ఏలాంటి అనారోగ్యం లేదని పాఠశాల నిర్వాహకుల వేధింపులకే చనిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మృతి చెందిన విద్యార్థినీ భార్గవి తల్లిదండ్రులకు న్యాయం చేయాలంటూ విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళన చేస్తూ జాతీయ రహదారిపై దర్నా నిర్వహించారు. దీంతో పోలీసులు కలగజేసుకోని మృతురాలి తల్లిదండ్రులకు న్యాయం జరిగేలా చూస్తామని నచ్చజెప్పడంతో రాస్తారోకో విరమించారు. విషయం తెలుసుకున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మృతి చెందిన విద్యార్థి మృతదేహానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులకు ఔట్ సోర్సింగ్ ఉద్యోగం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. దీంతో పాటు విద్యార్థినీ మృతి చెందిన ఘటనపై పూర్తి విచారణ జరపాలని పోలీసులను ఆదేశించారు. మృతురాలి తండ్రి ఆంజనేయులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి తల్లిదండ్రులకు అప్పగించినట్లు ఎస్ఐ వీరబాబు తెలిపారు.



# శ్రీరామనామస్మరణతో మార్మోగిన దేవాలయాలు

**త్రిపురారం,22జనవరి,(ప్రభాతవార్త:**

అయోధ్యలో నూతనంగా నిర్మించిన రామాలయంలో సోమవారం బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో ప్రతిష్ఠ మహోత్సవ వేడుకలను పురస్కరించుకుని స్థానిక అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగ ణంలో స్థానిక రామభక్త భజన మండలి సహకారంతో రామనామ సంకీర్తన కార్యక్రమంతో ప్రారంభమైన వేడుకలు ఉత్సవ విగ్రహాలకు ,మూల విరాట్‌లక పుష్పాలంకరణతో పాటు అష్టోత్తర శతనామార్చన కార్యక్రమాలలో భాగంగా స్వామివారి చిత్రపటాలను ప్రత్యేంగా అలంకరించి వేద పండితులు జీడికుంట సురేంద్రరాజు పర్యవేక్షణలో ప్రత్యేకపూజలు , నేత్రపర్వంగా అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహి ంచారు. దేవాలయానికి అశేషంగా తరలివచ్చిన భక్తులు విగ్రహప్రా ణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని ఎల్ఈడి స్క్రీన్ల ద్వారా వీక్షించారు. పండుగ వాతావరణం నెలకొన్నది.జై శ్రీరామ నినాదాలతో మార్మోగిన ఆలయ ప్రాంగణం ఆద్యంతం భక్తి పారవశ్యంతో ఓలలాడాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా వీక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో భారీ ర్యాలీ, అనంతరం శోభా యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అనుముల పాండమ్మ-శ్రీనివాస్‌రెడినద, ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి-సుశీల, స్థానిక సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి-కవిత దంపతులతో పాటు వలువురు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.అదేవిదంగా మండలంలోని పెద్దదేవులపల్లి , మర్రిగూడెం , అంజనపల్లి, నీలాయిగూడెం, బాబుసాయిపేట, బెజ్జికల్, తదితర గ్రామాలలోని దేవాలయాలు శ్రీరామనామ స్మరణతో మార్మోగా యి.అయో ధ్యనుండి వచ్చిన అక్షింతలను తలలపై వేసుకొని ,దీపాలు వెలిగించారు. ఆయా గ్రామాలలోని ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠాపన కార్యక్రమం గురించి తెలియజేశారు. అనంతరం దాతల సహకారంతో ఫలహారాలు, అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు.

కొణతాలపల్లిలో:మండలంలోని కొణతాలపల్లి గ్రామంలో అయోధ్య బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో సర్పంచ్ జొన్నలగడ్డ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఆలయ నిర్మాణానికి లక్ష 116 రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి(సాగర్) వైస్ ఎంపిపి ఎడవెల్లి దిలీప్‌రెడ్డి, నెల్లికల్లు సర్పంచన జనార్ధన్‌రెడ్డి.ఉప సర్పంచ్ రవీందర్‌రెడ్డి,వేణుగోపాల్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, ధూపాటి భిక్షం, రమణారెడ్డి, సైదులు, పరుశురాములు తదితరులు ఉన్నారు. అయోధ్య అక్షింతల వితరణ:మండలంలోని మాటూర్ గ్రామంలో సోమవారం అయోధ్య అక్షింతల వితరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి అక్షింతలను అందజేశారు.






## అయోధ్య మందిర బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవం

**తిరుమలగిరి సాగర్, జనవరి 22, (ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో అయోధ్య మందిర బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా తిరుమలగిరి మండల కేంద్రంలో ఆలయ ప్రధాన అర్చకులు చిలకమర్రి మురళీధరాచార్యులు అధ్వర్యంలో నిర్వహించిన రామభజాన కీర్తనలు ఊరేగింపు కార్యక్రమాలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం అనంతరం స్థానిక సర్పంచ్ శ్రవణ్‌కుమార్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి కో అర్డినేటర్ శాగం రాఘవరెడ్డి దాతల సహాయంతో మహ అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో శాగం అంజిరెడ్డి, వాసుదేవచారి, పసుపులేటి కృష్ణయ్య, దార కృష్ణయ్య, పగడాల సైదులు, శ్రీనివాసరెడ్డి, భాస్కర్‌రెడ్డి, చెరువుపంచ కృష్ణారెడ్డి, పిట్టల కృష్ణ, గోపినాథ్‌రెడ్డి, పద్మావతి, శ్వేతా, స్వామిరెడ్డి, నాగిరెడ్డి తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి రూ. 10 వేల ఆర్థిక సహాయం

**తిరుమలగిరి సాగర్, జనవరి 22, (ప్రభాతవార్త:**



తిరుమలగిరి మండల కేంద్రానికి చెందిన హుసేన్బి (పంతులమ్మ) అనారోగ్యంతో బాధపడుతూ గుంటూరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ నెల 13 మృతి చెందగా, ఆమె కుటుంబానికి పగడాల సైదులుయాదవ్ రూ. 10 వేల ఆర్థిక సహాయం చేశాడు. అనివార్య కారణాల వలన ఆయన అందుబాటులో లేకపోయారు. విషయం తెలుసుకున్న సైదులుయాదవ్ ఆమె కుటుంబానికి సోమవారం రూ. 10 వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా సైదులుయాదవ్ మాట్లాడుతూ తిరుమలగిరి గ్రామ ప్రజలకు ఏమైన అవద వస్తే తనవంతు ఆర్థిక సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట అలీసార్, కుమారుడు రాజాక్‌భాషా, కో ఆప్షన్ మెంబర్ షేక్ రహీం, షేక్ సుభాని, అలీబాబు, హబీబ్‌ఖాదర్, వాలీ, రజీఫ్, అక్రమ్ తదితరులు ఉన్నారు.

## విద్యుత్ బిల్లులను ప్రభుత్వం భరించాలి

**పెన్‌పహాడ్,22జనవరి,(ప్రభాతవార్త:**

ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యుత్ బిల్లులను ప్రభుత్వమే భరించాలని తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ అసోసియేట్ అధ్యక్షులు ధారావత్ వస్రం నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వం అవసరం లేకపోయినప్పటికీ కేటగిరీంపుకింద మీటర్లను పాఠశాలలో ఏర్పాటు చేసి విద్యుత్ వాడుకోకపోయినప్పటికీ విపరీత బిల్లులు రావడంతో నిధులు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.పాఠశాలకు వచ్చే నిధులు కరెంటు బిల్లులకే సరిపోతున్నాయని ,కనీస అవసరాలు తీర్చలేని పరిస్థితి దాపురించిందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వమే పాఠశాలల్లోని విద్యుత్ బకాయిలను భరించి బిల్లులు చెల్లించాలని కోరారు.

# జై శ్రీరాం అంటూ బైక్ ర్యాలీ

నార్కట్‌పల్లి, జనవరి 22 ప్రభాతవార్త

అయోధ్య శ్రీ రాములవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని పురస్కరించుకుని నార్కట్‌పల్లి మండల కేంద్రంలో హిందూ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.జై శ్రీరాం అంటూ రాముని జెండాలతో బైక్ ర్యాలీ నిర్వహించిన అనంతరం స్థానిక వేణుగోపాల స్వామి దేవాలయం వద్ద అమోధ్య రాములవారి విగ్రహ ప్రతిష్ఠ మహక్షత్సవాన్ని ప్రత్యక్షంగా వీక్షించేందుకు ఎల్ఈడి స్క్రీన్‌లను ఏర్పాటు చేసి మహోత్సవాన్ని ప్రత్యక్షంగా వీక్షించారు.అనంతరం స్థానిక వేణుగోపాలస్వామి ఆలయంలో 2000 మందికి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

డిండి,జనవరి 22,ప్రభాతవార్త



డిండి మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన గ్రామ పంచాయితీ వర్కర్ చాట్ల తిరుపతయ్య భార్య ఛాట్ల శారద గతకొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఈనెల 19న మరణించింది. వీరిది నిరుపేద కుటుంభం కావడం తో గ్రామస్తులు సేకరించి రూ.64వేల 100ను, 100 కెజిల బియ్యాన్ని సేకరించి ఆ కుటుంబానికి అందజేశారు. ఈకార్యక్రమంలో దోకురి రమేష్, నక్క తిరుపతయ్య, అనుపటి వెంకటయ్య,ఎండీ భాషా, ఆంజనేయులు, వేముల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్ధులకు గురుకులాల పుస్తకాల పంపిణీ


నార్కట్‌పల్లి, జనవరి 22 ప్రభాతవార్త



రాష్ట ప్రభుత్వం నిర్వహిస్తున్న గురుకుల ప్రవేశ పరీక్షకు సిద్దమవుతున్న మండలంలోని ఎనుగులదోరి గ్రామ ప్రాధమిక పాఠశాల నాలుగవ తరగతి విద్యార్ధులకు ఆసరా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ స్టడీ మెటీరియల్‌నను అందజేసి వారు పరీక్షలలో ఉత్తమ ఫలితాలను సాధించి మంచి భవిష్యత్తును పొందాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహేశ్వరం సతీష్, ఉపాధ్యాయులు కష్ణవేణి, సంస్థ సభ్యులు ఎల్లాచారి, గిరిబాబు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నెల 200 సమాజ సేవకి ఇస్తూ..

నకిరేకల్,జనవరి 22,ప్రభాతవార్త



నకిరేకల్ మూసిరోడ్‌లో అద్దెకు నివాసం ఉంటున్న పావురాల చంద్రమ్మ క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. చికిత్సకు డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న ఆ కుటుంబం లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్‌నీ సంప్రదించగా వారు20,200రూ సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో నరేష్,నర్సింహ, శ్రీధర్, శ్రీను,శ్రీకాంత్, నరేందర్, వినోద్, ప్రవీణ్, ఆసిఫ్, ప్రసాద్, సైదులు, సంతోష్, సతీష్, అనిల్, కృష్ణ ప్రసాద్, సత్యనారాయణ తారక్, నాగాచారి, విష్ణు తదితరులు పాల్గొన్నారు. లిటిల్ సోల్జర్స్ ప్రతినిధులు మాట్లాడుతూ మేము ప్రతి నెల 200రూ జమ చేస్తూ వచ్చిన డబ్బులతో ఇలా ఆపదలో ఉన్నవారికి సహాయం అందిస్తున్నామని తెలిపారు. ఈ గ్రూప్ చేస్తున్న మంచి పనులను అందరూ ప్రశంసిస్తున్నారు.

# ఆంజనేయుని సన్నిధిలో శ్రీముని అభిషేకములు

నార్కట్‌పల్లి, జనవరి 22 ప్రభాతవార్త



అయోధ్యలో బాలరాముని విగ్రష ప్రతిష్ఠ సందర్భంగా మండలంలోని అన్ని ఆలయాలలో కూడా సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడివరకు వెళ్ళలేని వారు ఇక్కడే స్వామిని దర్శించుకుని పూజించేందుకు ఆయా ఆలయాల నిర్వాహకులు, అర్చకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మండలంలోని మాంద్ర గ్రామంలోని నెలవైఉన్న శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ఆలయ అర్చకులు ఉత్తరపల్లి నరసింహాచార్యులు, మణికంఠా చార్యుల ఆధ్వర్యంలో గణపతి పూజ, శ్రీ ఆంజనేయస్వామికి సింధూరం, శ్రీసీతా రామచంద్రస్వామి మరియు ఆంజనేయ స్వామికి పంచామృతాభిషేకములు, నూతన పట్టువస్త్రాలంకరణ, అష్టోత్తర శతనామావళి పూజలు, నూవేద్యాలు సమర్పించి తర్ద ప్రసాద వినియోగం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొండ రమేశ్ సౌమ్య, మల్లెబోయిన నర్సింహ్మా ఉపేంద్రమ్మ, మల్లెబోయిన రమేశ్.రామలింగం, రజిత, తరాల శ్రీను, రమణ, శ్రీనివాస్, నాగలక్ష్మి, యాళ్ళ కృష్ణారెడ్డి, గురిజ రాములు, రాజేశ్వరి, ప్రజ్ఞాపురం లింగస్వామి, పంగ భిక్షపతి, అనిల్ , గుండె భిక్షం, రామలింగం, జేరిపోతుల లింగస్వామి, దొండ యాదయ్య, యాళ్ళ రామలింగారెడ్డి, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు, అన్నప్రసాదవినియోగము

నార్కట్‌పల్లి, జనవరి 22 ప్రభాతవార్త



హిందువుల చిరకాల వాంఛగా మిగిలిని అయోధ్య రామాలయం పూర్తి చయబడి శ్రీ రామలల్లా విగ్రహ ప్రాథప్రతిష్ఠ జరిగిన అపురూప సందర్భాన్ని పురస్కరించుకుని అంతా రామమయంగా మారింది. మండల కేంద్రంలోని శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో వేణుగోపాలుని సన్నిధిలో శ్రీరామ విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా సోమవారం ఆలయ ఆవరణలో ప్రత్యేక హోమము, అభిషేకాది కార్యక్రమాలను ఆలయ చైర్మన్ బండారు శ్రీనివాసులు గీతల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు కారంపూడి కృష్ణమాచారి మరియు అర్చక బృందం వేదమంత్రాల నడుమ ఎంతో వైభవంగా నిర్వహింపబడినవి.అయోధ్యలో జరుగుతున్న ప్రాణప్రతిష్ఠ కార్య క్రమాన్ని ప్రత్యేక ఎల్ఈడి స్క్రీన్‌లను ఏర్పాటు చేసి ప్రత్యక్ష ప్రసారాలను భక్తులు వీక్షించే విధంగా ఏర్పాటు చేసి రామనామ జపంతో స్వామిని కొలుచుకున్నారు.అనంతరం ఆలయ ఆవరణలో భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాదవినియోగం నిర్వహించారు. కార్యక్రమంలో పసునూరి పాండు రంగయ్య, ఇడుకుళ్ళ భిక్షమయ్య, పసునూరి దయాకర్ వాసవి, దోసపాటి విష్ణుమూర్తి, లక్ష్మణ్, నాగరాజు, శ్రీనివాస్,సంపత్, పసునూరి రమేశ్, ఐతరాజు రమేశ్, పసునూరి రవీందర్, పసునూరి శ్రీనివాస్, చల్లమల్ల దశరధ, నల్లగొండ నాగరాజు, ఐతరాజు వెంకన్న ,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

మునుగోడు జనవరి 22 ప్రభాతవార్త



ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని మునుగోడు గ్రామ సర్పంచ్ మిర్యాల వెంకన్న ప్రభుత్వాన్ని ప్రకటన ద్వారా కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో కోమటిరెడ్డి బ్రదర్స్ కాంగ్రెస్ పార్టీని ఏకతాటిపైకి తీసుకువచ్చి అసెంబ్లీ ఎన్నికల్లో విజయపతాకం ఎగురవేసిన ఘనతఉందన్నారు. దివంగత మాజీ ముఖ్యమం త్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి హయాంలో జిల్లాను అభివృద్ధిపథంలో నడిపించారని అన్నారు. ఉదయసముద్రంద్వారా బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్ట్ ఏర్పాటులో కీలకపాత్ర పోషించారన్నారు. మునుగోడు నుంచి చిట్యాల, మునుగోడు నుంచి నల్లగొండ వెళ్లే వాగుపై బ్రిడ్జి నిర్మాణాలను చేపట్టారన్నారు. సొంత ఖర్చులతో రాజగోపాల్‌రెడ్డి ప్రజలకు సేవ చేస్తూ ఆపద సమయంలో అండగా నిలుస్తున్నారన్నారు. శివన్నగూడెం ప్రాజెక్ట్, కృష్ణరాంపల్లి ప్రాజెక్ట్‌లుపూర్తి కావాలని భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలని గత ప్రభుత్వహయాంలో పలుమార్లు అసెంబ్లీలో చర్చలు జరిపినా ఫలితం లేకపోయిందన్నారు. వెనుకబడిన మునుగోడు అభివృద్ధి జరగాలంటే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని స్పష్టం చేశారు.

## యువకులు అన్ని రంగాలలో రాణించాలి -శంకర్ గౌడ్

నార్కట్‌పల్లి, జనవరి 22 ప్రభాతవార్త



యువకులు ముఖ్యంగా గ్రామాలనుండి వచ్చే యువకులు అన్ని రంగాలలో రాణించాలని యల్లారెడ్డిగూడెం మాజి సర్పంచ్ కొండూరు శంకర్ గౌడ్ అన్నారు.సోమవారం గ్రామంలోని యువత కొరకు ఛాలెంజ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వన్డే క్రికెట్ టోర్నమెంటు ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు.క్రీడలతో మానసిక స్థైర్యాన్ని పెంపొందించుకోవాలని క్రీడాకారులకు సూచించారు.అనంతరం టోర్నమెంటు విజేతలకు కప్పును అందజేశారు.కార్యక్రమంలో ఛాలెంజ్ క్రికెట్ యూత్ సభ్యులు, క్రీడాకారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

డిండి,జనవరి 22,ప్రభాతవార్త

సంగారెడ్డిలో జరిగిన రాష్ట్ర స్థాయి యస్‌జిఎఫ్ అండర్ -19 కబడ్డీ పోటీలలో రాఘవి ఉమ్మడి నల్గొండ జిల్లా జట్టు తరుపున ఆడి మంచి ప్రతిభ కనబరచి ఈనెల 24వ తేదీ నుంచి 28వ తేదీవరకు కర్ణాటక రాష్టం మాండ్యలో జరుగు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైటన్లు, తెలంగాణ జట్టు తరుపున జాతీయ క్రీడాలలో పాల్గొనటానికి సోమవారం మాండ్య బయలు దేరిందని కోచ్ వ్యాయామ ఉపాధ్యాయుడు నిమ్మల లెనిన్‌బాబు తెలిపారు.ఈఅమ్మాయిలో దాగి ఉన్న ప్రతిభ ను స్కూల్‌స్థాయిలోనే గుర్తించి మంచి నైపుణ్యాలు నేర్పించి ఎన్నో రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌లలో పాల్గొనేలా ప్రోత్సహించి జాతీయస్థాయి క్రీడాకారిణిగా తీర్చిదిద్దిన కోచ్ లెనిన్ బాబును దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్ అభినందనలు తెలియచేసి క్రీడాకారిని రాఘవికి ఆశీస్సులు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్టీయు టిఎస్ తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీ సుంకరి బిక్షంగౌడ్,గుండ్లపల్లి మండల విద్యాధికారి సామ్య నాయక్,పిఈటిఎ టిఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు జె. చంద్రయ్య గారు మరియు వ్యాయమ ఉపాధ్యాయులు తస్లీమ్, ఇద్దయ్య, రంగా నాయక్,మురళి తదితరులు పాల్గొన్నారు.



# అయోధ్య శ్రీరామ విగ్రహ ప్రతిష్ట వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఐలయ్య





**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట, మండలంలో అయోధ్య రామ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని గుండ్లపల్లి ఏడవ, ఎనిమిదవ, వార్డులో గల సీతారామాంజనేయ స్వామివారి ఆలయంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. గౌరయిపల్లి గ్రామంలోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలేరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. అక్కడ నిర్వహిస్తున్న సంస్కృతిక కార్యక్రమాలు నాట్యాలను వీక్షించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.



# అర్హులను ఓటర్లుగా నమోదు చేయించాలి

### జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి





**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ :** వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల(గ్రాడ్యుయేట్స్) నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉపఎన్నికలలో అర్హులైన పట్టభద్రులను ఓటర్‌గా నమోదు గావించుటకు విస్తృత ప్రచారం నిర్వహించి అవగాహన కలిగించాలని రిటర్నింగ్ అధికారి,నల్గొండ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పట్టభద్రుల ఎంఎల్‌సి.నియోజకవర్గ ఉపఎన్నికపై నియోజకవర్గపరిధిలోని నల్గొండ,వరంగల్,ఖమ్మం ఉమ్మడి జిల్లాలకు సంబందించిన అదనపు కలెక్టర్‌లు(రెవెన్యూ),అర్‌డిఓ.లు మరియు సహయ రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి ఓటర్ నమోదు,పోలింగ్ కేంద్రాల ఏర్పాటు,కనీస వసతులు,డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లు ఏర్పాటు తదితర అంశాలపై సమీక్షించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటుచేసి అర్హులైన ప్రభుత్వ ఉద్యోగులు,ఉపాధ్యాయులు అందరినీ ఓటర్‌గా నమోదు చేసుకునేలా అవగాహన కలిగించాలని కోరారు. గతంలో గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఓటరుగా నమోదై ఓటుహక్కు వినియోగించుకున్నప్పటికీ ఇప్పుడు ఆ ఓటరు జాబితా చెల్లదని,అర్హత కలిగిన (గ్రాడ్యుయేషన్ కలిగి ఉండి నియోజకవర్గంలో సాధారణ నివాసియైన) ప్రతి ఒక్కరు తాజాగా ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సిందేనని కలెక్టర్ తెలిపారు. ఈసమావేశంలో నల్గొండ,వరంగల్,ఖమ్మం నియోజక వర్గ పరిధి లోని అదనపు కలెక్టర్ లు (రెవెన్యూ),అర్‌డిఓలు సహయ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

# కెటిఆర్ మేనేజ్‌మెంట్ కోటా ఎమ్మెల్యే : మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**నల్లగొండ అర్బన్, జనవరి 22, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ మేనేజ్మెంట్ కోటా ఎమ్మెల్యే అని రాష్ట్ర రోడ్డు, భవనాల మరియు సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్య పరిష్కారానికి ప్రజావాణి మంచి అవకాశమని గతంలో ప్రగతి భవన్ గేట్ దగ్గరకు వెళ్ళాలంటే కూడా కష్టంగా ఉండేదని మంత్రులకు కూడా ప్రగతి భవన్‌లోకి అనుమతి లేదన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజలు స్వేచ్ఛగా ప్రగతి భవన్‌లోకి వచ్చి తమ సమస్యలు చెప్పుకుంటున్నారని అన్నారు. గతంలో ఇదే వ్యవస్థ ఉండేది బిఆర్ఎస్ వచ్చి దానికి మంగళం పాడింది. ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దని కెటిఆర్ మేనేజ్మెంట్ కోటాలో వచ్చిన ఎమ్మెల్యే అయ్యారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను అధికారులు ఆషామాషీగా తీసుకోవద్దని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అధికారులపై చర్యలు తీసుకుంటామని అధికారులకు హెచ్చరించారు. మేడిగడ్డ బ్యారెజ్ డ్యామేజ్‌తో లక్ష కోట్ల రూపాయలు వృదా అయ్యాయి. గత సిఎం నిర్లక్ష్యం వల్లే



కృష్ణానది నీటి నిర్వాహణ కెఆర్‌బిఎంకి వెళ్ళిందని అన్నారు. ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టును గత ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగానే ప్రక్కనపెట్టిందని ఈ ఐదేళ్ళలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసే బాధ్యత మాదని అన్నారు.

# అంతా రామమయం



## వైభవంగా శ్రీరామ తారక యజ్ఞం

## శోభాయమానంగా శ్రీరామ శోభాయాత్ర

**కట్టంగూర్,జనవరి 22, ప్రభాతవార్త :** 500 ఏళ్ల హిందువుల కల సాకారమై అయోధ్యలోని భవ్య రామమందిరంలో బాల రాముని ప్రతిష్టాపన జరిగిన శుభవేళ...దేశమంతా రామనామ స్మరణతో మారుమోగింది. అయోధ్య ఆలయ ప్రతిష్టాపన మహోత్సవాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు,అనేక క్రతువులు వైభవంగా జరిగాయి. అయోధ్య రాముడు కొలువుదీరుతున్న పర్వదినాన్ని దేశ ప్రజలంతా పండుగగా భావించి ఉత్సవాలు జరుపుకున్నారు. అందులో భాగంగా కట్టంగూరు మండల వ్యాప్తంగా ప్రజలు రామయ్య వేడుకలను సంబురంగా జరుపుకున్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లను శుభ్రం చేసుకుని మామిడి ఆకులు పూలతో అలంకరించుకుని తమ ఇళ్లపై శ్రీరాముని జెండాలను రెపరెపలాడించారు. ప్రతి ఇంట్లో శ్రీరామునికి ప్రత్యేక పూజలు ఈ సందర్భంగా మండల కేంద్రంలోని సుప్రసిద్ధ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి ఆలయంలో అయోధ్య ప్రతిష్ట సందర్భంగా పలు ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తుల రామనామ స్మరణల మధ్య వేడుకగా జరిపించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో శ్రీరామ తారక మహా హోమాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రామ నామాన్ని జపిస్తూ ఆలయ పూజారి శ్రీరామడుగు శ్రీనివాస్‌శర్మ, కౌలక్ రోహిత్ శర్మ ఆధ్వర్యంలో రామ తారక మహాయాగాన్ని వేదమంత్రాలు చిరునల మధ్య నిర్వహించారు. భక్తులు రామనామాలను స్మరిస్తూ యాగ క్రతువులో పాల్గొని భక్తి పారవశ్యం పొందారు. అనంతరం సీతారాముల విగ్రహాలకు పంచామృతాలతో అభిషేకాలు చేశారు. అభిషేకాల అనంతరం సీతారాముల ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక రథంపై అలంకరించి గ్రామంలో శోభాయమానంగా శోభాయాత్రను నిర్వహించారు. మహిళలు కోలాటాలాడుతూ యువకులు, వృద్ధులు రామనామా జపంచేస్తూ కాషాయ జెండాలు చేబుని శోభాయాత్ర ముందు నృత్యాలు చేశారు. సీతారాములకు గ్రామస్తులు మంగళహారతులతో స్వాగతం పలికి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం వేళ ప్రధాని మోదీ పిలుపుమేరకు ప్రతి ఒక్కరు తమ ఇళ్ళ ముందు దీపాలతో అలంకరించి జైశ్రీరామ్ నినాదాలు చేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ కమిటీ చైర్మన్ రెడ్డిపల్లి మనోహర్, భక్తులు కోమటి భాస్కర్, మీలా వేణుమాధవ్, కాపుగంటి గోపి, కొత్త రామ్మూర్తి, బండారు అరుణ్ కుమార్,కాపుగంటి నరేష్,బత్తిని సత్తయ్య,గుండు వెంకన్న,ఒరుగంటి రమేష్,ఒరుగంటి హరిబాబు, కడవేరు మల్లికార్జున్,రెడ్డిపల్లి సైదులు,మీలా శ్రీనివాస్,అంతటి సతీష్,మల్లికార్జున్,మహిళా భక్తులు గుడిపాటి పద్మ, ఇల్లందుల మనెమ్మ,కొత్త శోభ, మీలా పావని, గుండు స్వరూప, శ్రీరామ సంధ్య, కొంపెల్లి మంగమ్మ, చెరుకు శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ గ్రీవేన్స్‌లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ



**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ**

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్‌డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 20 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. రోజు వచ్చిన పిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన ఫిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. పోలీస్‌స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.